2.9.1994 శుక్రవారం, 12 పేజీలు, సంపుటి: 66, సంచిక: 34, విడిప్రతి : రు. 2.00లు

జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

వైఎస్ కడపలో చేసిన అవమానం చిన్నదే కాని, ఆ తర్వాత

పివి చావు దెబ్బ తీశాడు!

ప్రధాన మంత్రి శ్రీ పి.వి. నరసింహా రావు మూడు రోజుల రాష్ట్ర పర్యటన కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలకు అంతులేని ఆనందం కల్గిస్తే; అధికారంలో వుండే కాంగ్రెస్ నాయకులకు, పెద్దలకు అర్థం కాని అమోమయం మిగిల్చింది. విజయ వాడ, కడప సభలు బ్రహ్మాండంగా జరిపించా మన్న సంతోషం అనుభవించక ముందే; కడప దుర్ఘటనల పట్ల ప్రధాని ప్రవర్తన ముఖ్య మంత్రిని, ఆయన అనుయాయుల్ని క్షోభ పెట్టింది. కడపలో జరిగిన అవమానాన్నే ముఖ్యమంత్రి తట్టుకోలేక పోతున్నప్పుడు పివి మూలిగే నక్క మీద తాటి కాయ వేసి వినోదిస్తున్నాడని వారు బాధ పడుతున్నారు.

కడపలో సభ పెట్టడం మొదట నుంచీ ముఖ్యమంత్రికి ఇష్టం లేదు. కానీ ఆయనతో సంబంధం లేకుండా ప్రధాని శ్రీ పి.వి. నేరుగా వైఎస్ రాజశేఖర రెడ్డికి మాట ఇచ్చేశాడు. గైర్ హాజరవు దామనుకుంటే, రాజశేఖర రెడ్డికి భయపడి నట్లవు తుందన్పించింది. రాయలసీమ పెద్ద రెడ్డిగా బ్రతకే తాను పిరికి వాడన్పించు కోవడం ఇష్టం లేక, ఏమైతే అదౌతుందని ముఖ్యమంత్రి ఆ సభకు వెళ్లాడు. కానీ అక్కడ తీరని అవమానం జరిగింది. మాట్లాడ డానికి మైకు వద్దకు వచ్చే సరికి, జనంలో నుంచి నిరసన ధ్వనులు విన్పించాయి. చెప్పులు, రాళ్లు నేరుగా వేదిక పైకి విసిరేశారు. మాట్లాడ నివ్వకుండా గలభా చేశారు. రాయల సీమకే తాను పెద్ద వాడిననే అహంకారంతో వుండే విజయ భాస్కర రెడ్డి దీన్ని సహించ లేకపోయారు. ఇదంతా రాజశేఖర రెడ్డి పని గట్టుకొని చేసిన తుంటరి చేష్ట అని మండి పడ్డాడు.

ఈ అవమాన భారం కంటే పివి ప్రవర్తన మరీ పుండు మీద కారం చల్లినట్లుగా వుంది విజయ భాస్కర రెడ్డికి. తన సమక్షంలో ఇంత జరుగుతున్నా పివి ఒక్క మాట మాట్లాడ లేదు. పైగా సభ చివరిలో



రాయలసీమ పెద్ద రెడ్డిగా బ్రతికి, చెప్పులు పడ్డాయని క్రుంగిపోతున్న సిఎం!

రాజశేఖర రెడ్డి బ్రహ్మాండంగా నిర్వహించాడని మెచ్చుకున్నారు. సభకు వచ్చిన జనాన్ని చూసి

కొరవ 7వ పేజీలో

జనార్ధన రెడ్డికి అత్యవసరపు పిలుపు!

ముఖ్యమంత్రి రాజీనామా, తద నంతర పరిణామాల పై చర్చించ డానికి అర్జెంట్‌గా ఢిల్లీకి బయల్దేరి రమ్మని మాజీ ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్ధన రెడ్డికి వర్తమానం అందింది. 1 తేది రాత్రి 10 గంటలకు హడావుడిగా ఆయన విమాన మెక్కారు. వున్నట్లుండి జనార్ధన రెడ్డిని ఢిల్లీకి పిలవడం పట్ల రాజధానిలో పుకార్లు షికారు చేస్తున్నాయి. ముఖ్యమంత్రి మొండి పట్టుదల పట్టి, రాజీనామాకే సిద్ధ పడితే - తదుపరి నాయకత్వం ఎవరి కివ్వాలి? ఎన్నికల సమయంలో దీని ప్రభావం ఎట్లా వుంటుందన్న అంశాల పై చర్చించ డానికే ఆయన్ను పిలవ నంపి వుంటారని భావిస్తున్నారు. మొదటి నుంచి ఇటువంటి వర్గ రాజకీయాలకి, కక్షలు, కార్పణ్యాలకి దూరంగా మసలే జనార్ధన రెడ్డి సలహాకు పివి ఎప్పుడూ చాలా విలువ ఇస్తారు.

చివరికి సర్దుబాటు?

రాష్ట్ర రాజకీయ వాతావరణాన్ని వున్నట్లుండి సంక్షుభితం చేసిన ముఖ్య మంత్రి శ్రీ కోట్ల విజయ భాస్కర రెడ్డి రాజీనామా ఉదంతం చివరకు సుఖాంత మౌతుందనే పరిశీలకుల వూహ. అయితే ఈ వార్త వ్రాసే సమయానికి ముఖ్యమంత్రి తన పంతం వీడ లేదు. ప్రధాని ఎంత నచ్చచెప్పినా వినకుండా తిరిగి వచ్చేసిన ఆయన - గురువారం మధ్యాహ్నం వరకు నిద్ర లేవలేదు.

మానసిక క్షోభతో ముఖ్యమంత్రికి మధ్యాహ్నం వరకు నిద్రలేవని మగత!

తీవ్రమైన మానసిక క్షోభ ననుభవిస్తున్నాడు. రోశయ్య వంటి సన్నిహితులు ఎంత చెప్పినా మనసు మారడం లేదు. కాంగ్రెస్ అధిష్టాన వర్గం తన పరువు నిలుపుతూ, రాజశేఖర రెడ్డిని మందలించడమో, షోకాజ్ నోటీసు జారీ చేయడమో జరిగితే తప్ప, తాను వెనుకడుగు వేయనని భీష్మించుకొని వున్నారు. రాజశేఖర రెడ్డికి ఇందులో సంబంధం లేదనేది వట్టి మాట అని; ప్రధాని పొరబడు తున్నాడో లేక కావాలనే అట్లా మాట్లాడు తున్నాడో తెలియడం లేదని; రాజారెడ్డి జనంలో కూర్చుని తన పై చెప్పులు విసిరేయించాడని ముఖ్యమంత్రి చెప్తున్నారు.

అయితే రాజీనామా పత్రం గవర్నర్‌కు పంపే ప్రయత్నం చెయలేదాయన. పివి ప్రతిస్పందన కోసమే ఎదురు చూస్తున్నారు. గవర్నరు, రాష్ట్రపతిని స్వాగతించను తిరుపతికి వెళ్లారు. ఆయన ఆదివారం సాయంత్రానికి గాని తిరిగి రాజధానికి చేరరు. మధ్యలో మూడు రోజుల ఎడం వుంది. అందువల్ల ఈ లోగా ముఖ్యమంత్రి ఆవేశం చల్లారి, అం సర్దుక పోవచ్చుననే ఆయన

కొరవ 7వ పేజీలో


చికాగో నగరం నడిబొడ్డున కాంక్రీట్ జంగిల్‌ను తలపింప జేసే ఆకాశ హార్మ్యాలు.

పేదరికం రాజకీయ అవినీతి దోపిడీ వంటి అవలక్షణాలు అక్కడా వున్నాయి!


నగరం వెలుపలికి వస్తే, కారడవి మధ్యలో విసిరేసినట్టుండే ఒంటరి ఇళ్లు.

యువతరంలో విశృంఖల శృంగారం!

అమెరికన్ల సాంసారిక జీవితంలో మనం వూహించినంత స్థాయిలో విచ్చల విడితనం, విశృంఖల లత్వం లేవు. భార్యా, భర్తలకు విడివిడిగా తమ వ్యక్తిత్వాలను కాపాడుకొనే స్వేచ్ఛ వుండడంతో పాటు, సంసారాలను ప్రభావితం చేసే పరిస్థితులలో ఆ స్వేచ్ఛకు స్వచ్ఛందంగా పరిమితులు విధించుకునే సర్దుబాటు వైఖరీ వుంది. ఆర్థిక పరమైన కారణాల వల్లనో, లేక ఎయిడ్స్ వంటి భయానక రోగాల


శీతాకాలం వస్తే నదులు, సముద్రాలు కూడా గడ్డకట్టుక పోతాయి. మైనస్ 20 డిగ్రీల చలిలో మంచులో కప్పబడిపోయిన ఒక నగర దృశ్యం.

పల్లనే తెలియదు కాని, స్త్రీ పురుష సంబంధాలలో, దాంపత్య జీవితంలో హద్దు లెరిగి ప్రవర్తించడం అలవర్చు కున్నారు వారు. మధ్య వయస్సు దాటిన దంపతులలో కలసి వుండాలన్న కోరిక, జీవిత కాలం ఎడబాయని దాంపత్యాలు, ముసలి వయస్సులోనూ తోడు నీడగా వుండే తత్వం మన వలెనే వారిలోనూ వున్నాయి. విడాకులు, విడి పోవడాలు, కలహించు కోవడాలు మనకు వలెనే మామూల్లే

ఎవరికంచం వారే కడగక తప్పదు!

సంసారం నిలబెట్టడంలో, నిర్వహించడంలో ఇద్దరూ సమ బాధ్యత స్వీకరిస్తారు. భార్య ఉద్యోగం చేసి ఆర్థికంగా కాపురానికి సహకరిస్తే; వంట పనిలో, ఇంటి పనిలో సహకరించి భర్త తన వంతు తోడ్పాటు నిస్తాడు. అంట్లు తోమడం, చెట్లకు నీళ్లు పట్టడం, పిల్లలకు స్నానం చేయించడం 'పరువు తక్కువే' పనులుగా భావించే మగధీరు లెవరూ లేరక్కడ. ఇంట్లో వాళ్లే కాదు, ఇంటికి వచ్చిన అతిథులు కూడా చిన్న పెద్ద తార తమ్యం లేకుండా- ఎవరి కంచం వారు కడిగి, ఎవరి కాఫీ లోటా వారు తుడిచి పెట్టేసి వెళ్తారు. కోట్లకు అధిపతులైన సంపన్నుల ఇళ్లలోనూ కంచాలు కడగడం తప్పదు. పని మనుషు లెవరూ వుండరు.

పిల్లల్ని కొడితే అమ్మకు జెలుశిక్ష!

పిల్లల పెంపకం విషయంలో అమెరికన్లు చూపినంత శ్రద్ధ మనం చూపమన్నది వాస్తవం. సమాజంలో చిన్న పిల్లలకు ప్రత్యేక గౌరవం. రెండేళ్ల పిల్ల వాడైనా సరే - కన్న తల్లి, తండ్రి కూడా పొరపాటున సైతం కొట్టడానికి లేదు. ఎప్పుడో విసుగులోనో, కోపంలోనో ఏ తల్లి అయినా తన పిల్ల వాడ్ని ఒక దెబ్బ వేసిందంటే - ఆమెను జైలులో పెడ్తారు. ప్రక్కింటి వాడు టెలిఫోన్ చేసి చెప్తే చాలు - నిముషాలలో పోలీసులు వచ్చేస్తారు. పిల్లలు కనుక ఫిర్యాదు చేస్తే, ఆ కేసు మరీ బలీయ మౌతుంది. అందువల్ల ఏ తల్లి, తండ్రి కూడా తమ పిల్లలను కొట్టడానికి భయపడ్తారు. ఒక గృహిణి, విసిగిస్తున్న తన ఏడేళ్ల కొడుకుని, సూపర్ మార్కెట్‌లో ఒక దెబ్బ కొట్టిందట. ఆ మార్కెట్ యజమాని

వ్యభిచారిణుల నుంచి పన్నులు దండే ప్రభుత్వాల ధన దాహం; జూద గృహాల్లో మాడిపోయే బ్రతుకుల వ్యధ ధనవంతుల ఇళ్లలో విలాస జీవితాలు; పేదల గూళ్లలో ప్రతిదీ కొరతే!

వెంటనే పోలీసులకు ఫోన్ చేయడం, ఆమెను అరెస్ట్ చేయడం నిముషాలలో జరిగి పోయాయి. దీని పై పత్రికలలో పెద్ద రాద్ధాంతం జరుగు తుందింది- నేనక్కడున్నప్పుడు! అందువల్లే ఎంత కోపం వచ్చినా అణచుకొని నిదానంగా నచ్చ చెప్తుంటారు. గంటల తరబడి పిల్లలతో మాట్లాడుతూ వారడిగే ప్రతి చిన్న ప్రశ్నలకూ ఓపికగా సమాధానాలిస్తూ గడుపుతారు. పిల్లల ఇష్టానికి వ్యతిరేకంగా సినిమాకైనా తీసుక వెళ్లరు. బలవంతంగా చదివించే


అలవాటు లేదు. చిన్న పిల్లల్లో ఏడుపు, దైన్యం, బాధ, దిగులు, విచార మనేవి కన్పించవు. అందువల్లే వారెంతో ఆరోగ్యంగా, ఆనందంగా కన్పిస్తారు. మన వూళ్లలో - పార్కు బెంచీల మీద, వీధుల్లోని చెత్త తొట్ల దగ్గర, రైలు పెట్టెలలో, టీ కాఫీ బంకులలో, మెకానిక్ షెడ్ల దగ్గర తిండికి ముఖం వాచి, ఆదరణ కరువై, ఛీత్కారాలు, చీదరింపులతో, ఆకలి డొక్కలతో జీవచ్ఛవాల వలె బ్రతికే పిల్లలను తల్చుకుంటే అమెరికన్ సమాజం సాధించిన ప్రగతి అర్థమౌతుంది.

ప్రతిరూపాయి లెక్కతో కొరత బ్రతుకులు!

అమెరికన్ల జీవితంలో ఆర్థిక పరమైన ఒత్తిడి చాలా అధికం. ఆకలికి మాడే పేదరికం లేదు కాని, అవసరాలకు చాలినంత సంపాదన లేని కొరత సర్వత్రా కన్పిస్తుంది. నెలకు వెయ్యి, లేదా రెండు వేల డాలర్ల జీతంతో పనిచేసే వారు లక్షలలో వున్నారు. అటువంటి కుటుంబాలకు భార్య, భర్త ఇద్దరూ పనిచేయనిదే ఇల్లు గడవదు. ప్రతి క్షణం లెక్క వేస్తూ, పొదుపు పాటిస్తూ బ్రతికితేనే వారికి బ్రతుకు. అప్పుల పాలైతే ఆ జీవితం నరకమే. సమాజంలో ధనిక, పేద అంతరాలు ప్రతి చోటా కొట్టొచ్చినట్లు కన్పిస్తాయి. అయితే సామాజిక ప్రవర్తనలో, గుర్తింపులో ఆ భేదం వుండదు. ఆఫీసులో పనిచేసే గుమాస్తా నుంచి, ఆఫీసరు వరకు, యజమానితో సహా ఒకరికొకరు గౌరవ మన్ననలిచ్చి, సమాన హోదాలో గడపాల్సిందే. వాచ్‌మన్ కూడా యజమానిని పేరు పెట్టే పిలుస్తాడు. సార్ అనే, వినయంగా మరో రూపంలోనో ఎవర్ని ఎవరూ పలుక రించాల్సిన అవసరం లేదు. అంతటి స్వేచ్ఛా [illegible]మైన సమానత్వ భావం వుంది ఆ సమాజంలో!

యువతీయువకుల్లో విశృంఖలత్వం

అమెరికన్ కుటుంబ వాలలోని


ఫైవ్ స్టార్ హోటల్ ముఖద్వారం కాదు - శాన్ ఫ్రాన్సిస్కో విమానా శ్రయంలో టికెట్లమ్మే స్థలం; అమెరికాలో ప్రతి పబ్లిక్ ప్రదేశాన్నీ ఇంత ఆధునికంగా, అద్భుతంగా తీర్చి దిద్దుతున్నారు.

ప్రధానమైన సమస్య - యువతీ యువకుల ప్రవర్తన. వారిలో అపరి మితమైన విశృంఖల లత్వం ప్రబలు తున్నది. సెక్స్‌కు హద్దులు లేవు. నడి వీధిలో, జన సమ్మర్దం వున్న చోట కూడా పద హారు, పదిహేడేళ్ల పిల్లలు

తరువాయి 11వ పేజీలో

కాంగ్రెస్ పెనుగాలి?

ఈవారంలో ప్రధాని శ్రీ పివి నరసింహారావు రాష్ట్ర పర్యటన విజయవంతమైన తీరు కాంగ్రెస్ వాదులకు అమృతోపమానంగా కన్పిస్తోంది. ప్రధానిని తెలుగు ప్రజలు అపూర్వతీరులో ఆదరించారు; అద్వితీయ రీతిలో స్వాగతించారు. పివి నరసింహారావు ఈ రాష్ట్రానికి కొత్తకాదు. ఆయనకు సహజంగా జనాకర్షక విద్యలు తెలియవు. ఛారిస్మాటిక్ నాయకుడుగా ఎప్పుడూ గుర్తింపబడలేదు. జనాన్ని ఉత్తేజితులను చేసే ఉపన్యాసకుడు కూడా కాదు. అయినా ఆయనకు రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పట్టారు. రాజీవ్, ఇందిరా గాంధీ వంటి నాయకుల స్థాయిలో ఆయన్ను చూశారు. చూడడానికి వేలం వెర్రిగా వచ్చారు. విజయవాడ, కడప బహిరంగ సభలు జరిగిన తీరును వర్ణించడానికి తెలుగు భాషలో మాటలు లేవు. బ్రహ్మాండం, దిగ్విజయం అన్నవి సాధారణ పదాలు. ఈ రెండు సభలకూ ఆ మాటలు చాలవు.

తన 50 ఏళ్ల ప్రజా జీవితంలో ఇంతటి జన సందోహాన్ని ఎప్పుడూ చూడలేదని సాక్షాత్తు ప్రధాని పివియే వర్ణించారంటే, ఆ సభల జయావహ పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

ఇంతమంది జనం రాక దేనిని సూచిస్తుంది? రెండు నెలలలో ఎన్నికలు జరగాల్సి వుంది. రాజకీయ పార్టీలు, ప్రజలు కూడా మానసికంగా ఎన్నికలకు సిద్ధమౌతున్నారు. ఈ వాతావరణంలో ప్రధాని పివికి లభించిన ఘనమైన స్వాగతం, ప్రజల ఆలోచనా వైఖరులను ప్రతిఫలింప చేస్తుందను కోవడం పొరపాటు కాదు. వచ్చే శాసన సభ ఎన్నికలలో ఆంధ్రులు కాంగ్రెస్‌నే తిరిగి వరించ బోతున్నారన డానికి దీన్ని చిహ్నంగా స్వీకరించడం తొందర పాటు కాబోదు. కాంగ్రెస్ నాయకుల అనైక్యత వల్ల, అప్పుడప్పుడు వినవచ్చే అవినీతి ఆరోపణల వల్ల కాంగ్రెస్ పట్ల జనానికి విరక్తి కల్గిందన్న ప్రచారం ఒకటి వుండింది. ఆ అభిప్రాయం సరైనది కాదనడానికి ఈ సభలే సమాధానం.

కాంగ్రెస్ తిరిగి మరొక ఐదేళ్లపాటు ఈ రాష్ట్రాన్ని పరిపాలించ వలసిన అవసరం చాలా వుంది. ఏడేళ్ల తెలుగు దేశం పరిపాలనలో భ్రష్టు పట్టిపోయిన రాష్ట్ర ప్రగతిని మళ్ళీ ఒక గాడిలో పెట్టి నడిపించడానికి ఐదేళ్ల సమయం సరిపోలేదు. ఈ పరిస్థితులలో ఎన్టీఆర్‌కు తిరిగి అధికారం అప్పగిస్తే-రాష్ట్రం ఈసారి ఇరవయ్యేళ్లు వెనక్కు పోతుంది. అల్లుళ్ల కీచులాటలు, కొత్త భార్య మితిమీరిన రాజకీయ జోక్యం, తన అనారోగ్యం, ఆవేశం తప్ప ఆలోచన లేని నిర్ణయాలు, ఓట్లకోసం సబ్సిడీ బియ్యం వంటి పథకాలు ప్రవేశ పెట్టి ఖజానాను దివాలా తీయించడం వంటి అపభ్రంశపు పనులతో రాష్ట్రాన్ని మరొకసారి నాశనం చేయడం ఖాయం.

రాష్ట్ర ప్రగతిని, రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని కాంక్షించే వారందరూ కాంగ్రెస్ పరిపాలనను పదిలంగా కాపాడు కోవడం అవసరం. దీనికి తగినట్లే ప్రజల ప్రతిస్పందన వుండడం ముదావహం. ఈ జనాకర్షణను అదే పటుత్వంతో రెండు నెలల పాటు కొనసాగించ గల్గితే రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పెనుగాలి వీచే అవకాశం స్పష్టంగా కన్పడుతూంది. రాష్ట్రం సంగతి ఏమైనా, దేశ పరిపాలనకు సంబంధించి పివి నరసింహారావు గారి పట్ల ప్రజలలో విశ్వాసం పెరిగిందే తప్ప, సడల లేదని ఈ సభలు నిరూపిస్తున్నాయి.

అయితే దురదృష్ట వశాత్తు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల ప్రవర్తన తీరు కాంగ్రెస్ అభిమానులకు బాధాకరంగా వుంది. కలహాలు, కక్షలు, కార్పణ్యాలతో పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారు. పార్టీ శ్రేయస్సు, పార్టీ బలం, పార్టీ భవిష్యత్‌లకంటే, తమ వ్యక్తిగత పలుకుబడి, బల ప్రదర్శన, స్వార్థాలకు అధిక ప్రాధాన్యత నిస్తున్నారు. కడపలో జరిగిన దుస్సంఘటన కాని, పిసిసి అధ్యక్షుడు శ్రీ మజ్జి తులసీదాస్ చేస్తున్న వెకిలి చేష్టలు కాని, రాయలసీమ నాయకుల ముఠా కక్షలు కాని పార్టీని ప్రజలలో చులకన చేసేస్తున్నాయి. పార్టీ పట్ల విశ్వాసాన్ని సడలింప జేస్తున్నాయి. చేతి కందివస్తున్న అదృష్టాన్ని చేజార్చుకొనేట్లున్నారు నాయకులు. చాలా విచార కరమైన పరిణామం ఇది. ప్రధాని శ్రీ పివి నరసింహారావు ఆంధ్ర రాష్ట్ర వ్యవహారాలపై తగిన సమయం కేటాయించ వలసిన అవసరం వుంది. ఆయన స్వయంగా జోక్యం చేసుకొని, నాయకుల కీచులాటలు సమసింపజేసి, ఎన్నికలలోగా ఐక్యత సాధించాలి. రేపటి ఎన్నికలలో కాంగ్రెస్ ఓడిపోవడమంటూ జరిగితే అది ప్రజల మద్దతు లేక కాదు; కాంగ్రెస్ నాయకులు ఒకరినొకరు వెన్నుపోట్లు పొడుచుకోవడం వల్లనే సంభవిస్తుంది. ఈ వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకొని, అందర్నీ ఏకత్రాటిమీద నడపగల్గితే కాంగ్రెస్ ప్రభంజనంలో తెలుగు దేశం వంటి ప్రతి పక్షపార్టీలు గాలిలో కలిసిపోతాయి.

జమీన్‌రైతు

ఏమి ఒరగబెట్టాడని ఎన్టీఆర్‌ను కీర్తించాలి?

జనవాణి

ఆంధ్రప్రదేశ్ అంతటా ఆగస్టు 20వ తేదిన ఎన్టీ రామారావు ఆదేశం మేరకు సర్వవర్గ సంక్షేమ సదస్సులు జరిగాయి. కోవూరులో కూడా ఇది జరిగింది. సభకు విచ్చేసిన పెద్దలందరూ బిసిల సీజన్ గనుక బిసిల జపం కాసేపు చేశారు. అన్న గారి నామ కీర్తనలతో వచ్చిన జనానికి తల బొప్పి గట్టించారు. ఎన్టీ రామారావు ఏమి వొరగ బెట్టాడని కీర్తించడం? కొత్త పరిశ్రమలు ఏమైనా ప్రారంభింప జేశాడా? భూసంస్కరణలు చేపట్టాడా? నిరుద్యోగ సమస్య, పేదరికాన్ని నిర్మూలించడా? అసలు ఎన్టీఆర్ ఎంత స్వార్థ పరుడో అందరికి తెలుసు. దొంగ కరెన్సీని గోతాలకెత్తి దాపెట్టిన సంగతి ఎవరికి తెలియదు. సర్వవర్గ సంక్షేమ సదస్సులో సంక్షేమం ఎక్కడా కనిపించలేదు. వచ్చిన నాయకులంతా దారిన పోయే దాసయ్యలవలె వుపన్యాసాలిచ్చారు.

కోవూరు -అనుపమ

అసూయే పాకిస్తాన్ చేత ఇంత పని చేయిస్తుంది

అసూయను పెనుభూతంతో పోల్చవచ్చు. ఇది మనుషులనే కాక దేశాలనూ పట్టి పీడిస్తుంది. భారత్ పై పాకిస్తాన్ ద్వేషం అసూయ వల్లేనని చెప్పవచ్చు. మన దేశం ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతూంది. దాయాదుల అభివృద్ధిని చూడలేక పాకిస్తాన్ టెర్రరిజాన్ని ప్రోత్సహిస్తున్నది. భారత దేశంలో ఇంతకు మునుపు అదో రకమైన ఆలోచన ధోరణిలో వుండే ముస్లింలు ప్రస్తుతం మారారు.

గూడూరు -అవుల కొండయ్య

బహుముఖ మేధావి ఓరుగంటి

ఆంధ్ర విశ్వ విద్యాలయ చరిత్ర విభాగంలో ఆచార్యులుగా పని చేసి ఇటీవల పరమ పదించిన శ్రీ ఓరుగంటి రామ చంద్రయ్య గారు బహుముఖ ప్రజ్ఞాశీలి. ఓరుగంటి వారి కుంటుంబం సింహపురి మండల చరిత్రలో ఒకటిగా మిళిత మయ్యిందనవచ్చు. ఉప్పు సత్యాగ్రహ శంఖారావం మార్మోగిన రోజుల్లో నెల్లూరు జిల్లాలో సత్యాగ్రహ నిర్దేత, నేత, నియంత కూడా ఓరుగంటి వంశానికి చెందిన వెంకట సుబ్బయ్య. ఆనాడు కావలిలో అస్పృశ్యులంటూ త్రాగే నీరు ఇవ్వక బహిష్కరించిన వారికి తమ ఇంటి బావి నిరిచ్చిన ధీశాలి. పురావస్తు పరిశోధనలో దిట్టైన ఆ మహానుభావుని స్మృతి చిహ్నాన్ని నెల్లూరులో గాని, కావలిలో గాని ఏర్పాటు చేయాలి.

కావలి -కె. సుజాతా నాగరాజారావు

రాజకీయ నాయకుల తీరిది!

ముస్లింలు కలసి వుంటే సాధించ లేనిది ఏదీ లేదంటూ ఇటీవల ముస్లింల మహాసభలో ఇఫ్కో ఛైర్మెన్ శ్రీ పెళ్లకూరు రామచంద్రా రెడ్డి చేసిన ప్రసంగం పాఠం చూశాను. ఏ కులం వాళ్లు సభ పెడితే ఆ కులంవాళ్లకు వంత పాడటం, ఏ మతం వాళ్లు సదస్సు జరిపితే ఆ మతం వాళ్లకు బల్లకొట్టడం రాజకీయోప జీవులకు పరిపాటయి పోయింది. దేశం ఏమై పోయినా ఫర్వాలేదు. వాళ్ల వ్యక్తిగత ప్రయోజనాలు పదిలంగా వుంటే చాలు. ఏ విషయంలో ముస్లింలు కలసి వుండాలి? ఎందుకు? ఏ సమస్య పరిష్కారం కోసం? ఇటువంటివి ఏవీ ప్రస్తావించ కుండానే ఒక స్టేట్‌మెంట్ పారేస్తుంటారు.

నెల్లూరు. -పాకాల వెంకట కృష్ణయ్య

ప్రభుత్వ విధానాన్ని మార్చాలి

గతంలో హౌసింగ్ కార్పొరేషన్ వారు పేద ప్రజలకు ఇళ్లు కట్టించే పథకంలో భాగంగా 361 రూపాయలు డిపాజిట్‌గా కట్టించు కొనే వారు. అనంతరం లబ్ధిదారునికి ఇటుక రాయి, కమ్ములు, సిమెంటు, ఒక బేలారును

కొరవ 7వ పేజీలో

50 ఏళ్లక్రితం ఈవారం

జమీన్‌రైతు

1-9 - 1944

పేజీలు : 6 వెల : 0-1-6

కడపటి యుద్ధవార్తలు

బల్గేరియా ప్రముఖులు సంధివిషయము మిత్రవర్గముతో మాట్లాడుటకు ఈజిప్టు దేశమున కైరోనగరము చేరిరి.

హంగేరి దేశమందు మంత్రులుమారి కొత్త మంత్రులు పదవికి వచ్చిరి. వీరు జర్మనుపక్షమేయుండి యుద్ధము జరుపునటుల వ్రాకుచ్చిరి.

రెక్కలబాంబుల ఘోరము

రైటరు ప్రత్యేక సైన్యవిలేఖరి 29 తేది మంగళ వారమునాడు చెప్పిన వర్తమానము చూడగా ఇంగ్లండు నందు రెక్కల బాంబులభీతి చాలనెక్కువగనుండు నట్లున్నది. ప్రస్తుతము ఫ్రాంసునందు పోరుచున్న బ్రిటిషుసైన్యములకు ఫ్రాంసువిమోచనము ముఖ్యము కాదనియు వారికి ఇంగ్లండును రెక్కల బాంబుల బారి నుండి విముక్తిచేయుటయే ముఖ్యకర్తవ్యమని యును రైటరు విలేఖరి వ్రాసెను.

గ్రామసీమలు

సోమరాజుపల్లె

ఈవూరి పంచాయితీ ప్రెసిడెంటు మగ్గం యాదయ్యగారు వీరు సరిగా పనిచెయ్యడం లేదనీ, రోడ్లు, స్కూలు కార్యాలు నిలబడిపోయి వున్నవనీ, యీ కార్య సాధనకు భీమా రామయ్యగారు సమర్థులనీ గ్రామపెద్దలు చెప్పినంతట ప్రెసిడెంటు రాజీనామా నిచ్చాడు. గ్రామస్థులంతా రామయ్యనే ఎన్నుకోవాలని అనుకున్నారు. గ్రామస్థులంతా సరేనంటే సరే అనుకున్నారు. జూలై 23 ది ఎలక్షను. ఇంతలో ఏర్పాట్లకు భిన్నంగా ఇందుపూరు రాజగోపాలరెడ్డి తను పోటీచేయదలచాడు. గ్రామస్థుల కట్టుబాటు నిలవనందున రాజీనామానిచ్చిన హరిజనపార్టీనే గ్రామ పెద్దలు నిలపవలసిందన్నారు. వారికి మెజారిటీ వుంది కనుక. సరే! అట్లనే జరిగింది. ఇంతా ఎందుకు చెప్పవలసివచ్చిందంటే గ్రామాల ఐక్యతన్నది [illegible] తెల్లవారిపోతున్నదో [illegible] చెప్పడానికే- 'ఊరంతా ఉలిపికట్టెదొకదారి' [illegible] ఎట్లబ్బా వీటిని సంస్కరించేది.

-పౌరుడు.

లేబూరు

నీటిపంపకాలకాడ రంగు బయటబడుతున్నది. పెద్దలంటే న్యాయంకాడ న్య. పరభేదాలు లేకుండా వుండాలి. అప్పుడే రాణిస్తుంది. అది చూడాలంటే పెత్తనమిచ్చినప్పుడే ఆ కార్యాల తెలుస్తుంది. అదే మావూళ్లో నేటి సమస్య. నీళ్ళ పంపకంకాడ చిన్నవారు చిన్నవారుగానే, పెద్దవారు పెద్దవారుగానే తేలి పొయ్యారు.

కొరవ 10వ పేజీలో

పోలీసులకు ఎస్‌పి అభయం

"నాతో పని చేసే సిబ్బందిపై నాకెందుకుంటుంది కక్ష?"

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా, అంద చందాలు ఉట్టి పడే విధంగా నెల్లూరు జిల్లా పోలీసులు తమ స్వంత డబ్బు వెచ్చించి ఒక అసోసియేషన్ భవనాన్ని నిర్మించు కొన్నారు. ఎక్కడెక్కడి నుండో సేకరించిన పూల మొక్కలతో అందమైన గార్డెన్‌ను కూడా భవనం ముందు ఏర్పాటు చేసి పోలీసుల్లోనూ సృజనాత్మకత వుంటుందని చాటారు. జిల్లా ఎస్.పి. శ్రీ ఎస్.వి. రమణ మూర్తి చేతుల మీదుగా భవనాన్ని, ఆయన సతీమణి పద్మిని చేత పూల వనాన్ని 31 తేది ప్రారంభింప చేశారు. పాత ఎస్.పి. కృష్ణ ప్రసాద్‌తో ఘర్షణకు దిగిన పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఈ భవన ప్రారంభం - భజన ద్వారా కొత్త ఎస్‌పిని తమ బుట్టలో వేసు కోవడంలో కృత కృత్యులయ్యారనవచ్చు.

టి.వి. డ్రస్సింగ్ టేబుల్, టేప్ రికార్డర్, బీరువాలతో పాటు అధునాతన సౌకర్యాలు కలిగిన ఈ భవనానికి ఎస్.వి.ఆర్. భవన్ అని పేరు పెట్టారు. ఆహ్వాన పత్రాలు పంచరంగుల ఆఫ్‌సెట్ ప్రింటింగ్‌లో, ఎవర్‌గ్రీన్ హీరో నాగేశ్వర రావు గెటప్‌లో ఎస్.పి. రమణ మూర్తిని

నెల్లూరుసంగతులు

చిత్రీకరించారు. ఎఎస్‌పి వేణుగోపాల కృష్ణయ్య సభకు అధ్యక్షత వహించి మాట్లాడారు. ఎస్‌పి శాంతి భద్రతలు కాపాడడంతో పాటు సిబ్బంది సౌకర్యాలు చూస్తున్నారు; ఆయన ప్రోత్సాహంతోనే పోలీస్ స్టోర్స్ ప్రారంభించాము. హాస్పిటల్ పని చేస్తున్నది; స్కూల్ కూడా త్వరలో ప్రారంభించ నున్నట్లు చెప్పారు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు గంగాధరం మాట్లాడుతూ ఎస్‌పి ప్రదాం హృదయులు; అప్పుడప్పుడు విశ్వామిత్రుని అవతారం ఎత్తుతారు. కాని మనసు మాత్రం మల్లెపువ్వు! ఎప్పుడో జస్పాల్ సింగ్ ఎ ఎస్పీగా వున్నప్పుడు నెల్లూరు పోలీసులకు ఇళ్లస్థలాలిచ్చారు. కొత్త ఎస్‌పి మళ్ళీ ప్రయత్నించాలని కోరారు. సిబ్బంది మొత్తానికి గ్యాస్ కనెక్షన్ల విషయం, టి.ఎ.ల పెంపుదల విషయం కూడా ప్రస్తావించారు. సస్పెండ్ చేసిన ఏడుగురు కానిస్టేబిళ్లను కనికరించ మన్నారు.

ఎస్‌పి రమణ మూర్తి అందరి వుపన్యాస లయ్యాక మాట్లాడారు. డిశంబర్‌లో ఛార్జ్ తీసుకొన్నాక ముందు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద దృష్టి కేంద్రీ కరించాను. ప్రజల సంక్షేమం తరువాతే పోలీసు సంక్షేమం; అసోసియేషన్ నాయకులు వాస్తవాలు

కొరవ 8వ పేజీలో



వ్యాస జయంతి సభలో డాక్టర్ మైలవరపు శ్రీనివాస రావును సన్మానిస్తున్న డాక్టర్ బెజవాడ గోపాల రెడ్డి, ప్రక్కన స్వయంపాకుల శ్రీనివాసులు.

రాముడు లేకున్నా సుందరాకాండ ప్రాశస్త్యమే వేరు!

సాహిత్య సదస్సు యాజమాన్యాన వ్యాస జయంతి సభ 28 తేది స్వయం పాకుల వెంకట శేషయ్య శాస్త్రి స్మృత్యంకంగా టౌన్ హాల్‌లో జరిగింది. అధ్యక్ష స్థాన మలంకరించిన డాక్టర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ వెంకట శేషయ్య శాస్త్రి ఆధ్యాత్మిక ప్రసంగాలు, పురాణ ప్రవచనాలలో దిట్ట. అపార జోతిష్య శాస్త్ర ప్రావీణ్యంతో గడియారంలో ముల్లులాగా జనాలకు మంచి కాలమేదో చెప్పే వారు. ఆయన పినాకినీ విద్యా పీఠాన్ని నెలకొల్పి చేసిన సేవ సదా గుర్తుం టుందన్నారు. ముఖ్యోపన్యాసకులు తెనాలి సంస్కృత కళాశాల తెలుగు శాఖాధ్యక్షులు శ్రీ మైలవరపు శ్రీనివాస రావు - రామాయణ సుందర కాండంలోని అంతరార్థాన్ని సభా రంజకంగా వివరించి చెప్పారు. రామాయణ గ్రంథంలోని ప్రతి కాండానికీ వున్న పేరు ఆ కథా భాగానికి సంబంధించి వుండగా సుందర కాండ మాత్రం కథకు సంబంధం లేనట్లుగా వున్న లోకంలో సుందర కాండకున్న ప్రాచుర్యం విశిష్ట మైనది. ఇష్ట కామ్యార్థ సిద్ధికి సుందర కాండ పారాయణం పరిపాటి అయ్యి ప్రత్యక్షంగా కావ్య నాయకుడైన రాముని ప్రవేశం ఇందులో లేదు. దుఃఖార్త రాలైన సీతను వెదికి శ్రీరామ సందేశాన్ని ఆంజనేయుడు వినిపించడమే ముఖ్య కథా భాగమైనా సాధకుడు లక్ష్యశుద్ధితో కృషి చేస్తే ఎంతటి కష్టాలనైనా దాటి కార్య

కొరవ 8వ పేజీలో

లీలల అంతరార్థం తెలియక కృష్ణుడ్ని నిందిస్తున్నారు!

పోతన జయంతి సభను 29 తేది టౌన్ హాల్‌లో వర్ధమాన సమాజం నిర్వహించింది. ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపల్ కొమాండూరి శేషాద్రి అధ్యక్షించి మాట్లాడారు. ఆంధ్ర సారస్వతాన్ని ఎందరెందరో మహానుభావులు సస్యశ్యామలంగా తీర్చి దిద్దారు. పరమ భాగవ తోత్తముడు బమ్మెర పోతరాజు భాగవతాన్ని ఆ బాల గోపాలానికి అందుబాటులో వుండే రాగ భక్తి భావ తన్మయత్వంతో రచించినట్లు చెప్పారు. వక్త, బహు గ్రంథ కర్త డాక్టర్ మైలవరపు శ్రీనివాస రావు ముఖ్యోపన్యాసంలో శ్రీ కృష్ణ భగవానుని పై ప్రజలలో ప్రచారంలో వున్న నిందలకు, పోతన పద్యాలు, భగవద్గీత శ్లోకాలతో చక్కని సమాధాన మిచ్చారు. అష్టమి తిథి మంచిది కాదు, రోహిణి నక్షత్రం అంతకన్నా మంచిది కాదు; అయినా భగవంతుడు చెడును తొలగించి మంచిని చేకూర్చడమే చేస్తాడు కనుక కృష్ణ భగవానుడు అష్టమి రోజున రోహిణీ నక్షత్రాన లోక కళ్యాణార్థం జన్మించినట్లు చెప్పారు. పరమాత్మునిలోని రహస్యాలను తెలుసుకొన లేక కంసుని వలె కృష్ణనింద చేస్తున్నారు. "మమ వర్త్మాను వర్తన్తే మానవాః పార్థ సర్వశః" అన్న గీతా వాక్యార్థాన్ని ఆధారం చేసుకొని కృష్ణ లీలలను, అందలి అంతరార్థాన్ని తెలుసు కోవాలన్నారు. అనంతరం ఆడిటర్ పంచాగ్నుల జానకి రామయ్య దంపతులు అధ్యక్ష, వుపన్యాసకులను దుశ్శాల్వలతో సన్మానించారు.

వర్ధమాన సమాజ కార్యదర్శి శ్రీ డి.వి. నరసింహులు స్వాగతం పలికి చివరన వందనాలు చెల్లించారు.

కృష్ణ జయంతి

దర్గామిట్ట సుజాతమ్మ కాలనీలోని కృష్ణ మందిరంలో కృష్ణ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మందిరంలో ప్రతి పౌర్ణమి రోజు మహా గణపతి హోమం, అనఘావ్రతం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలుపు తున్నారు.

ఊపిరి బిగపట్టించే సస్పెన్స్‌మయం

కథలోగాని, నాటకంలోగాని, నవలలో గాని, సినిమాలోగాని రచయిత సస్పెన్సు సృష్టించ గలిగితే, ఆ సస్పెన్సు అనూహ్యమైన థ్రిల్‌తో, ఆ రచన విజయానికి తోడ్పడుతుంది. కాని, సస్పెన్సు సృష్టించడం అంత సులభమైన విషయంకాదు. సులభసాధ్యం కాని సస్పెన్సును నవయువ రచయిత శ్రీ కాటంరెడ్డి సృజిత్ కుమార్ తన "పజిల్" నవలలో సుసాధ్యం చేసుకొని సంపూర్ణతను సాధించాడు. హాలీవుడ్ సినిమా దర్శక నిర్మాత ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ చిత్రాల్లో కనిపించే క్రైం, హర్రర్, సస్పెన్సు, సెన్సేషనల్ థ్రిల్ ఈ నవలలో భయంకర స్థాయిలను ఏర్పరచుకున్నాయి.

"ఇరవై నాలుగు సంవత్సరముల వయసుతో ఆరు అడుగుల ఎత్తుకలిగి, ఇరవై కోట్ల స్థిర చరాస్తులు కలిగి సంపూర్ణ మానసిక వికాసములేని సంపన్న అందమైన యువకునకు పద్దెనిమిది, ఇరవై సంవత్సరాల మధ్య వయసు ఉన్న అందమైన అమ్మాయి కావలెను" - అనే పత్రికా ప్రకటనతో నవల ఆరంభమవుతుంది. ఆ ప్రకటనతోనే సస్పెన్సు తన డైనమిక్ రూపు పులుము కుంటుంది. ప్రతి పేజీ నిండుగా ఆ సస్పెన్సు డేపింగుగా విస్తరించుకుంటుంది. అలా

> గ్రంథ సమీక్ష
>
> ది పజిల్
>
> రచయిత
>
> కాటంరెడ్డి సృజిత్ కుమార్
>
> సమీక్షకులు
>
> గ్రిద్దలూరు గోపాలరావు
>
> ప్రాప్తిస్థానం
>
> పద్మావతి పబ్లికేషన్సు
>
> 15/354-బృందావనం,
>
> నెల్లూరు -524 001.
>
> - వెల రూ.36/-

విస్తరించుకున్న సస్పెన్సు అమోఘమైన ఉత్కంఠతను రేకెత్తిస్తూ 244 పేజీలు, కాదు...కాదు 244 కేజీల బరువుతో డేరింగుగా సాగి పోతుంది. చివరన పాఠకులు ఈ బరువును దించుకొని "హమ్మయ్య" అని ఊపిరి పీల్చుకోవలసి వస్తుంది.

నవలలో ప్రతి పాత్రా బలంగా రూపొందించబడి, ఆ పాత్ర చేసే రహస్య కార్యక్రమాలను చివర వరకు అంతు పట్టనీకుండా, బహుపట్టుగా, కట్టుదిట్టంగా, గట్టి నైపుణ్యంతో నెట్టుకొచ్చాడు రచయిత. అందుచేత, చేతబట్టిన నవలను చేతినుంచి దించకుండా చివర పేజీ వరకు చదివింప జేస్తుంది.

శృంగారం కల్పించడంలోనూ సిద్ధహస్తు డనిపించు కున్నాడు రచయిత. నవలలో ఎదురు మదురుగా దర్శనమిచ్చే శృంగార చేష్టలు నోరు ఊరిస్తాయి. నరాల్లో వేడిరేకెత్తిస్తాయి. సస్పెన్సు, హర్రర్, మంత్రశక్తులు, క్షుద్రయోగాలు, ప్రేతాత్మల గోలల మధ్య శృంగారం పాఠకులకు కొంత రిలీఫ్ కలిగించి ఆనందంగా నందన వనంలో విహరింప జేస్తుంది.

కోట్ల విలువ జేసే వజ్రాలను దాచివున్న స్థావరం 364 నంబరుగల ఫైల్లో వ్రాయబడివున్న "పజిల్" ల్లో నిక్షిప్తమై వుండడం, ఆ "పజిల్" ను కథానాయకుడు ఫాసిస్ట్ పాల్పుచేసి ఆ వజ్రాలున్న స్థావరం కనుక్కోవడంతో

కొరవ 8వ పేజీలో

జిల్లావార్తలు....జిల్లావార్తలు....జిల్లావార్తలు....జిల్లావార్తలు....జిల్లావార్తలు....జిల్లావార్తలు....జిల్లావార్తలు

రోతపుట్టిస్తున్న రాపూరు సినిమా థియేటర్లు

రాపూరు పట్టణంలోని రెండు సినిమా హాళ్లు అపరి శుభ్రతకు నిలయాలుగా మారి వున్నాయి. స్వలాభమే తప్ప, ప్రేక్షకుల సౌకర్యాన్ని యాజమాన్యాలు ఏనాడో మర్చిపోయాయి. రెండు గంటల పాటు వినోదాన్ని పొందాలని సినిమాలకు వెళ్లే ప్రేక్షకులకు నరకాన్ని గుర్తుకు తెస్తున్నాయి. హాళ్లలో కూర్చోగానే ముందుగా దోమలతో కుస్తీ పట్టాలి. అగరొత్తుల సువాసనల వలె ధూమపాన ప్రియులు రింగులు, రింగులుగా వదిలే పొగ వాసన భరిస్తూ కూర్చోవాలి. ప్రదర్శనల మధ్య విరామంలో హాళ్లు శుభ్ర పరచక పోవడంతో వల్ల చెత్తా చెదారం పేరుకు పోయి వుంటుంది. టాయిలెట్లలో అడుగు పెట్టాలంటే ధైర్యం చేయాలి. కొత్త సినిమా వచ్చిన రోజు కనీసం నడవను దారి లేకుండా అదనపు కుర్చీలు వేయడం వల్ల సర్కస్ ఫీటు చేస్తూ కుర్చీల మీద పోవాలి. ఇన్ని అవ లక్షణాలున్న హాళ్లు తప్ప రాపూరు ప్రజలకు మరో కాలక్షేపం లేక పోవడం ప్రజలు నసుక్కొంటూనే సినిమాలకు వెళుతున్నారు. అడిగే వారు లేక పోవడంతో ఇటీవల రెండు సార్లు టిక్కెట్ల రేట్లు కూడా పెంచారు. ఆర్డీవో గారు ఒకసారి రాపూరు సినిమా హాళ్లను సందర్శించి పరిస్థితులను చక్క దిద్దేట్లు చేయకూడదా?

డ్రైన్లపేరుతో రైతులకు 16 కోట్ల లాభం

తుఫాను అత్యవసర పునర్నిర్మాణ పనుల క్రింద జిల్లాలో చేపట్టిన మలిదేవి, పైడేరు, అల్లూరు స్వాంప్, నక్కల కాల్వ మేజరు డ్రైనుల పని పూర్తయింది. జరిగిన పనులను 26 తేది డ్రైనేజి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి. రామ మోహన్ పత్రికల వారిని తీసుకెళ్లి చూపించారు. ఈ డ్రైన్ల పనికి గాను 26 కోట్ల 72 లక్షల రూపాయలు ఖర్చు చేసారు. 122.7 కిలో మీటర్ల పొడవు గల కాలువలలో 70 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి పని జరిగింది. ఇందులో 2 కోట్లా 60 లక్షలు భూసేకరణకు వ్యయం చేసారట. ఈ పని పూర్తి కావడం వల్ల 34 గ్రామాలలోని 80 వేల ఎకరాలు ముంపు బారి నుండి రక్షింప బడ్డాయని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తెలిపారు. వీటివల్ల రైతులు రెండవ పంట వేసుకొనే అవకాశం కూడా కల్గింది. పంట దిగుబడి 6 నుండి 8 క్వింటాళ్ల వరకు అదనంగా వచ్చి రైతుల చేతికి 16 కోట్ల రూపాయలు అందుతాయి. ఈ పర్యటనలో డిప్యూటీ ఇంజనీర్ కె. వెంకయ్య, డి.పి.ఆర్.ఓ. వేణుగోపాల్ కూడా పాల్గొన్నారు.

కావలిలో ఆర్‌టిఒ బ్రాంచాఫీసు

రవాణా శాఖకు చెందిన మోటారు వెహికల్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయం కావలి టౌన్‌లో గత 34 సంవత్సరాలుగా పనిచేస్తున్నా ఎదుగు బదుగు లేకుండా వుంది. చిన్న మోపెడ్ మొదలు భారీ వాహనాల వరకు ప్రతి చిన్న విషయానికి నెల్లూరుకు పరుగెత్తి ఆర్టీవోను దర్శించు కోవాల్సి వచ్చేది. ఈ అగచాట్లు తగ్గించ డానికి రవాణా శాఖ యూనిట్ కార్యాలయాన్ని 22 తేది డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ ఎ. రామచంద్రా రెడ్డి ప్రారంభించారు. వాహనాల యజమానుల సౌకర్యం కొరకు గూడూరు, సూళ్లూరు పేటలలో కూడా ఇలాంటి యూనిట్ కార్యాలయాలు ప్రారంభించినట్లు ఆయన తెలియ జేశారు. నెల్లూరు ఆర్టీవో మాట్లాడుతూ నాన్ ట్రాన్స్‌పోర్ట్ భారీ వాహనాలు మినహా తక్కిన అన్ని వాహనాలకు నెల్లూరుకు రాకుండా రిజిష్ట్రేషన్, లైసెన్సు పర్మిట్లు కావలిలో తీసుకో వచ్చుని చెప్పారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి వచ్చిన భారీ వాహనాల చిరునామాల మార్పిడి కూడా కావలి కార్యాలయంలోనే నమోదు చేసుకోవచ్చు. కావలికి ఎ.పి.26/సి. 5001 నుండి 9,997 వరకు నెంబర్లు గల సీరియల్‌ను కేటాయించారు.

లెక్చరర్లు లేనికావలి ఎబిఎం కాలేజి

కావలి బర్లార్ట్ మెమోరియల్ ఎబిఎం డిగ్రీ కళాశాలను మూడేళ్ల క్రితమే ప్రారంభించారు. కళాశాలకు గతంలో క్రైస్తవ మిషనరీలు నిర్మించిన భవనాలు వున్నా యితర సదుపాయాలు శూన్యం. ఫర్నిచర్, లైబ్రరీ సదుపాయం నామ మాత్రంగానే సమ కూర్చారు. దీనికి తోడు సబ్జెక్టు వారీ లెక్చరర్ల నియామకం జరుగలేదు. విద్యార్థులు చేరడం అంతంత మాత్రం గానే వున్నా వసతుల కోసం, అధ్యాపకుల కోసం ఇక్కడ చదివే విద్యార్థులు ఆందోళన చేయక తప్పడం లేదు. యజమాన్యానికి ఎంత మొర పెట్టుకొన్నా వుపయోగం లేక పోవడంతో వారం రోజులుగా తరగతులు బహిష్కరిస్తున్నారు. పికెటింగ్‌లు, ధర్నాలు కూడా చేపట్టారు. రాస్తారోకోలు, నిరాహార దీక్షలకు ప్రస్తుతం సమాయత్త మవుతున్నారు. ప్రభుత్వాధి కారులు, వెంకటేశ్వరా యూనివర్సిటీ అధికారులు చొరవ చూపి పరిస్థితులు మెరుగు పర్చాలని కోరుతున్నారు.

పలకని వైర్‌లెస్ సెట్ ఎందుకు?

విద్యుత్ సరఫరాలో అంతరాయం కల్గినప్పుడు అది ఏ ప్రాంతంలో సంభవించిందో తెలుసు కొని అప్పటి కప్పుడు మరమ్మత్తులు చేసేందుకు ప్రతి విద్యుత్ సబ్ స్టేషన్‌లో వైర్‌లెస్ సెట్లు ఏర్పాటు చేశారు. విద్యుత్ వున్నప్పుడు లేనప్పుడు కూడా ఈ వైర్ లెస్ సెట్ పని చేస్తే ఏర్పచిన ప్రయో... నెరవేరినట్లే! కాని రాపూరు ... స్టేషన్ లోని సెట్ విద్యుత్ సర... ఆగి పోయినప్పుడు మూగ బో... అలం కారానికి తప్ప కష్ట కాలంలో పని చేయక వుండీ లేనట్లవు తుంది.

తుమ్మగుంటలో కళ్యాణ మండపం

తుమ్మగుంట అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆగస్టు 24 తేది నుండి 26 తేది వరకు జరిగిన మహాలక్ష్మి యాగం, పూర్ణాహుతి కుంభాభి షేకం, లక్ష్మీదేవి గ్రామోత్సవం వైభవంగా ముగిసాయి. ఈ సుముహూర్తంలోనే నూతన ముఖ ద్వారాన్ని ఇఫ్కో ఛైర్మన్ పెళ్లకూరు రామ చంద్రారెడ్డి

కొరవ 8వ పేజీలో

నెల్లూరు రాజకీయాలు విశ్లేషకుడు

జనార్దన రెడ్డి

[illegible] కాంగ్రెస్ [illegible] మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి 30 తేది వరకు జిల్లాలో పర్యటించి వెళ్లారు. ఎక్కువ భాగం కార్యక్రమాలు వెంకటగిరి నియోజక వర్గంలోనే!

జనార్దన రెడ్డి గారికి వెంకటగిరిలో తిరిగి గెలుపొందడం [illegible] అయినా ఆయన [illegible] వారం [illegible] రోజులు నియోజక [illegible] గ్రామ గ్రామం [illegible] తున్నారు. చిన్న చిన్న పనులు కూడా. సాధారణ ఎమ్మెల్యేలతో సమానంగా స్వయంగా శ్రద్ధ చూపి పని చేస్తున్నారు. [illegible] పలకరిస్తున్నారు. ఈ ఐదేళ్లలో [illegible] నియోజక వర్గానికి 50 కోట్ల రూపాయల నిధులు తరలించుకొచ్చారు. ఇక్కడ ఇక్కడ నెలకొల్పిన చేనేత, నిమ్మ పంట పరిశోధనా కేంద్రాలు; కాలేజీలు [illegible] రోడ్ల వంటివి కల్పిత [illegible] మాత్రం పంద కోట్లకు [illegible] వెంకటగిరియులు చాలా [illegible] వంతులు. జాతీయ రాజకీయాలలో వెలిగే స్థాయి [illegible]. తమ కందుకూరులోకి పిలిస్తే పలికే దూరంలోకి తెచ్చుకోగలారు. ఇతర కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా జనార్దన రెడ్డిని ఆదర్శంగా తీసుకొని తమ సమయంలో అధిక భాగం నియోజక వర్గ అభివృద్ధికి వెచ్చిస్తే జిల్లాలో మరో పార్టీకి స్థానం [illegible] కదా?




పెంచలయ్య

[illegible] మంత్రి శ్రీ పసల పెంచలయ్య 4 తేది నెల్లూరు వస్తున్నారు. [illegible] తేది వరకు వుంటారు. సూళ్లూరుపేట [illegible] నాయుడు పేట [illegible] సమావేశాలు.

తెలుగుదేశం టికెట్ల వదంతులు

జిల్లాలో తెలుగు దేశం పార్టీకి సంబంధించి కొన్ని టికెట్లు ఖరారైనట్లు వదంతిగా వుంది. నెల్లూరు టౌన్‌కు రమేష్ రెడ్డికి పని చేసుకోమన్నాడట. ఈ స్థానం తేగా నారసింహ రెడ్డి గారికి ఇస్తానని ఇది వరకు శ్రీమతి లక్ష్మీ పార్వతి వాగ్దానం చేసి వుండినారు. రమేష్ రెడ్డిని మునిసి పాలిటీకి వుంచి గదా అని ఆమె వ్యాఖ్యానించారట. కానీ అన్న గారు జోక్యం చేసుకొని సర్ది చెప్పి నట్లున్నారు. ఇప్పుడు తేగాకు ఆత్మకూరులో అవకాశ మివ్వాలి. అక్కడ లక్ష్మయ్య నాయుడు. వైటి నాయుడు చాలా ఆశగా ప్రయత్నిస్తున్నారు. ఎవరిని లక్ష్మీపార్వతి వరిస్తుందో చూడాలి.

సర్వేపల్లిలో చంద్ర మోహన రెడ్డిని, వెంకట గిరిలో రాజాలను, రాపూరులో ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డిని ప్రచారం చేసుకోమని [illegible] చెప్పినట్లు వినికిడి. అయితే రాపూరు సీటు కోసం తాము శ్రీమతి లక్ష్మీపార్వతితో ఐదైదు లక్షలకు బేరం కుదుర్చుకొని వున్నామని, అది తమను దాటి పోదని అటీవలే పచ్చ పార్టీ తీర్థం పుచ్చుకున్న జయచంద్రా రెడ్డి ధీమాగా వున్నారట. అమ్మ గారిని ప్రసన్నం చేసుకో గల్గితే అందోళనే వుండదు కదా! కావలిలో కొండప నాయుడికి ఛాన్స్ అంటున్నారు. కానీ, ఆ స్థానంలోనూ టికెట్‌కు ఏ రేటైనా చెల్లించ గల సంపన్నుడు, శ్రీ వేణుగోపాల రెడ్డి చంద్ర బాబును నమ్ముకొని వున్నారు.

చివరకు లక్ష్మీపార్వతి గారు, ఎవరైతే అధిక ధర చెల్లించ గల్గో వారికే టికెట్లు ఇచ్చే అవకాశం వుందని తెలుగు నాయకుల భయం. చూదాం!

చెంగాళమ్మ ఎవర్ని దయదలుస్తుందో?

సూళ్లూరు పేట శ్రీ చెంగాళమ్మ దేవస్థానం పాలక వర్గం ఆ నియోజక వర్గంలో రాజకీయ బల ప్రదర్శనకు వేదికగా మారింది. దేవాలయం అభివృద్ధి దృష్ట్యా చూస్తే, తమ స్వంత డబ్బు లక్షలు ఖర్చు పెట్టి జనాక ర్షకంగా మలచిన వేనాటి చంద్రా రెడ్డికే మళ్లీ ధర్మకర్తల మండలి అప్ప చెప్పాలి. కాని వారు తెలుగు దేశం తరఫున, మంత్రి పెంచలయ్యతో బహిరంగ ఘర్షణకు దిగారు. [illegible] రాజకీయం దృష్ట్యా పెంచలయ్య ఎట్టి పరిస్థితులలోనూ వారిని [illegible] చంద్రయ్యకు కాంగ్రెస్‌లోని పెద్దల ఆశీర్వాదం వుంది. అందువల్ల మంత్రి [illegible] తెచ్చుకో గలమన్న విశ్వాసంలో వున్నారు. చెంగాళమ్మ ఎవర్ని దయ దలుస్తుందో చూడాలి.

ఇదేమి దురదృష్టమో, నెల్లూరులోని దేవాలయాలన్నీ రాజకీయ దుర్వాసనలతో కలుషితమై పోతున్నాయి.

జగదీశ్‌కు మార్గరెట్ అవార్డు

నెల్లూరు వి.ఆర్ కాలేజి ఫిజిక్స్ లెక్చరరు, ప్రస్తుతం మద్రాసులోని శ్రీ ఎ.ఎం.ఎం మురుగప్ప చెట్టియార్ రీసర్చి సెంటర్ డైరక్టర్‌గా వుంటున్న డాక్టర్ ఎ. జగదీశ్‌కు మార్గరెట్ నోబుల్ ఫౌండేషన్ రీసర్చి అవార్డు [illegible] 3 తేది, ప్రఖ్యాత వ్యవసాయ [illegible], నేషనల్ అగ్రికల్చరల్ టెక్నాలజీ మిషన్ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.ఎస్ స్వామినాథన్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డు స్వీకరించ బోతున్నారు. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల పరిశోధనలో డాక్టర్ జగదీశ్ నైపుణ్యం అపారం. అంతర్జాతీయ స్థాయిలో ఇప్పటికే పలు సంస్థలు - ఐక్య రాజ్య సమితితో సహా - ఆయన పరిశోధనల ప్రాశస్త్యాన్ని గుర్తించాయి.

జగదీశ్ నెల్లూరీయుడైనందుకు, ప్రతి నెల్లూరీయుడూ గర్వపడాలి. పెరటి చెట్టు మందుకు పనికి రాదన్నట్లు, ప్రపంచ మంతా గుర్తింపు పొందిన జగదీశ్‌ను [illegible] వరకు నెల్లూరులోని ఏ సంస్థ సముచిత రీతిలో [illegible].

కొరవ 7వ పేజీలో

ఉత్తరక్రియలు



బొమ్మా నర్సారెడ్డి గారు

26.8.94 తేది రాత్రి స్వర్గస్థులైనారు

వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ, శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

ఉత్తరక్రియలు

7.9.94 తేది బుధవారం నెల్లూరు బృందావనం మా ఇంటిలో (డోర్ నం. 15/254) జరుగును. బంధుమిత్రులు తెలియ గోరుతాము

భార్య: వెంకట సుబ్బమ్మ

కుమారులు	కోడళ్లు	అల్లుళ్లు	కూతుళ్లు
శివప్రసాద్‌రెడ్డి	సరళాదేవి	మజ్జిగ శ్రీనివాసులురెడ్డి	పార్వతి
శివప్రకాష్‌రెడ్డి	నర్మద	సద్దాశోలిరెడ్డి	గౌరి
డా. శివప్రతాప్‌రెడ్డి	లలితా దేవి		

మనుమలు - మనుమరాండ్రు

నెల్లూరు ముచ్చట్లు

6 పేజీ తరువాయి

గౌరవించ లేరు. కనీసం అంతటి విశ్వ విఖ్యాత శాస్త్రవేత్తను తమ ఉద్యోగిగా కలిగి వున్న విఆర్ కాలేజి అయినా జగదీశ్‌ను పిలిపించి సత్కరించడం బాగుంటుంది.

పొగతోటలో బందిపోట్లు

నెల్లూరు టౌన్ పొగతోటలో [illegible] రాత్రి ఐదుగురు సభ్యులున్న [illegible] బందిపోట్ల [illegible] కొద్దిలో పోలీసుల వలనుంచి తప్పించుకున్నారు. రాత్రి ఒంటిగంట దాటిన తర్వాత ఒక ఇంటిని దోచుకొని, రాఘవ సినీ కాంప్లెక్స్ మీదుగా వెళ్తున్నప్పుడు బీట్ కానిస్టేబుళ్లు అనుమానించి తరుముకున్నారట. వారు జాగ్రత్తపడి రైలుకట్ట ఎక్కి చీకట్లో కలిసి పోయారు. తర్వాత సమాచారమందుకున్న టౌన్ డిఎస్‌పి శ్రీ లక్ష్మిరెడ్డి నిముషాల వ్యవధిలో అక్కడికి చేరుకున్నారు. ఆయన్ను చూసి బందిపోట్లు పరుగెత్తి పారిపోయారు. డిఎస్‌పి వారిపైకి ఐదు రౌండ్లు కాల్పులు జరిపినాడట కాని, వారు తప్పించుకున్నారు. ఇతర మొబైల్ వాహనాలు తెప్పించి, ఆ చుట్టు ప్రక్కల గాలించినా దొరక లేరు. బందిపోట్లు ఎవరికైనా ఎక్కడైనా కన్పిస్తే పోలీసుకు సమాచార మందించాలని డిఎస్‌పి కోరుతున్నారు. అలివైతే వారిని పట్టుకోవడం, చంపి వేయడం చేసినా పోలీసు తగిన బహుమతి ఇచ్చి సత్కరిస్తాం అంటున్నారాయన. వీరు స్టూవర్టుపురం ముఠా సభ్యులై వుండవచ్చునని [illegible]

నెల్లూరు ఫంపే, బుధవారం ఉదయం 10 గంటల సమయంలో, పట్టపగలు ఒక ఇంట్లో [illegible] జరిగింది. స్వామిదాస్ స్కూలు దగ్గర రామారావు అనే అతడి ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి, ముగ్గురు దుండగులు లోపల దూరారట. అయితే లోపల రామారావు భార్య వుండింది. ఆమెను కట్టి పడేసి, బాత్ రూమ్‌లో వేసి, తలుపులు మూసి, 12 సవర్ల నగలు, 15 వేలు నగదు దోచుక పోయారు. పట్ట పగలే ఇళ్లలో రక్షణ లేకుంటే, ఇక బ్రతికేదెట్లా?

పిసిరెడ్డి పుస్తకదానం

న్యాయవాద వృత్తి [illegible], సంఘ సేవలోనే ఎక్కువ సంతృప్తి పొందే, సమయం వెచ్చించే పరోపకార జీవి, సేవా సక్తి కల్గిన మేధావి ప్రొఫెసర్ పిసి రెడ్డి తన స్వంత లైబ్రరీని దానం చేశారు. హైదరాబాదులోని స్వర్గీయ పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఈ పుస్తక దానం స్వీకరించింది. పుస్తకాలతో పాటు, వాటిని పెట్టుకునే ఫర్నిచరు కూడా విరాళంగా ఇచ్చేశారాయన. ఎన్నో సంవత్సరాలు కష్టపడి, ఎంతో వెచ్చించి సేకరించిన విలువైన గ్రంథాలివి.

ఈ సందర్భంగా, సిపిఎం పార్టీ ఆయనకు ఒక చిన్న అభినందన సభ జరిపిస్తున్నది. సిపిఎం జిల్లా కేంద్ర భవనంలో, 3 తేది సాయంత్రం జరిగే ఈ సభలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ శ్రీ [illegible]రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

జీబికె సతీమణి నేత్రదానం

జిల్లాలోని తొలితరం పారిశ్రామిక వేత్తలలో ఒకరు, పాత కాలపు పెద్దమనిషి అన్న పదానికి నిర్వచనం వంటి మృదుస్వభావి శ్రీ గునుపాటి బాలకృష్ణారెడ్డి సతీమణి కమలావతమ్మ 25తేది హఠాత్తుగా మరణించారు. ఆమె వయస్సు 65 సంవత్సరాలు. ఈ వయస్సులో భార్యావియోగం జిబికెను మానసికంగా కృంగదీసి వుంటుంది. ఆయనకు మా సానుభూతి.

నేత్రదాతల సంస్థలో సభ్యురాలు. అందువల్ల మరణానంతరం ఆమె కళ్లను సేకరించి మద్రాసులోని ప్రభుత్వ నేత్ర వైద్యశాలకు పంపారు. విశేషమేమిటంటే, కమలావతమ్మ గారు బ్రతికున్నప్పుడు, తన అత్త సరస్వతమ్మ నుంచి నేత్ర దాన స్ఫూర్తి పొంది, 1989లోనే ఆమె మరణానంతరం కళ్లు సేకరింప జేసి ఇచ్చారు. ఇప్పుడు తాను దాతగా మారారు. [illegible] కుటుంబంలో అత్తా, కోడళ్లు [illegible] ఇటువంటి మానవీయ కార్యక్రమానికి తోడ్పాటు నందించడం ప్రశంసనీయం. జిబికె సంస్కారం, జీవిత సాహచర్యం ద్వారా ఆమెకూ అబ్బివుటుంది.

కమలావతమ్మగారు నెల్లూరు

మరణం

చేయి తిరిగిన కంటివైద్యుడు, డాక్టర్ [illegible] శివప్రతాపరెడ్డి తండ్రి బొమ్మా [illegible]రెడ్డి(77) 26తేది గుండెపోటుతో మరణించారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

చెల్లనేరవు

ఇందుమూలముగా యావన్మందికి తెలియ జేయడ మేమనగా మా కక్షిదారుడైన నెల్లూరు జిల్లా, వాకాడు మండలం, రావిగుంట పాళెం గ్రామం కాపురస్తుడు కీర్తిశేషులు దువ్వూరు సుబ్రహ్మణ్యం రెడ్డి గారి కుమారుడు దువ్వూరు పద్మనాభ రెడ్డి గారు ఈ దిగువ కనబరచిన ఆస్తికి పూర్తి హక్కుదారులై వున్నారు. సదరు గ్రామ కాపురస్తుడు వాకాటి అప్పారెడ్డి కుమారుడు సుబ్రహ్మణ్యం రెడ్డి సదరు భూమిని మోస పూరితముతో యితరులకు అన్యాక్రాంతము చేయుటకు ప్రయత్నించు చున్నట్లుగా తెలిసినది. సదరు భూమిని అమ్ముటకు సదరు సుబ్రహ్మణ్యం రెడ్డికి ఏ విధమైన హక్కు, అధికారములు లేవు కావున సదరు సుబ్రహ్మణ్యం రెడ్డి చేయు అడు మానములు, అన్యాక్రాంతములు, విక్రయం చెల్లనేరవు.

షెడ్యూలు

నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్ - కోట సబ్ రిజిస్ట్రేషన్ - వాకాడు మండలం - పంబలి గ్రామంలో చేరిన పట్టా నం. 61 సర్వే నం. 134/16-A క్రింద య. 5.40 సెంట్లు మెట్టభూమి.

కె. రఘునాథరెడ్డి,
అడ్వకేట్, నెల్లూరు.

సర్దుబాటు

మొదటి పేజీ తరువాయి

అనుయాయులు భావిస్తున్నారు. ఎన్నికల ప్రకటన వెలువడ నున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇటువంటి విషమ సమస్యలో చిక్కుక పోవడం పట్ల అందరూ బాధ పడుతున్నారు. విజయ వాడ, కడప సభల దిగ్విజయాన్ని ఓట్లుగా మల్చుకోవలసిన పార్టీ, అనవసరంగా సమస్యలను కొని తెచ్చు కొంటున్నదన్నది అభిమానుల ఆవేదన.

ఎన్టీఆర్ ప్రచారం ఆనందంతో మొదలు

తెలుగుదేశం అధి నాయకుడు శ్రీ ఎన్ టి రామారావు రానున్న ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. శ్రీ శైలం మల్లిఖార్జునుడి ఆశీర్వాదం పొంది, కొత్త చైతన్య రథంలో తొలి సభలో మాట్లాడారాయన. ఇటీవలనే దేశం తీర్థం స్వీకరించిన ఆత్మకూరు ఎమ్మెల్యే బుడ్డా వెంగళ రెడ్డి నియోజక వర్గంలో ఈ ప్రచారం మొదలైంది. తొలి సభకు జనం విశేషంగా హాజరు కావడంతో ఎన్‌టిఆర్ చాలా ఆనంద పడ్డారు. ప్రధాని శ్రీ పివి సభల దిగ్విజయం తర్వాత తెలుగు దేశానికి ప్రజాదరణ తగ్గిపోయిందనే అభిప్రాయం ప్రజలలో ఏర్పడే పరిస్థితులలో తన సభలకు పరామామూలుగా జనం రావడం ఆయన్ను సంతుష్టి చేసింది. అనారోగ్యాన్ని కూడా [illegible] చేయకుండా, చైతన్య రథంలో ప్రచారానికి సిద్ధం [illegible]. ఈ ఎన్నికల పట్ల ఎన్టీఆర్ [illegible] ఆతృతతో [illegible] చెప్పకనే చెప్తున్నది. లక్ష్మీ పార్వతి ఆయన వెంట [illegible]

పి.వి.

[illegible] పేజీ తరువాయి

[illegible] నారాయన. [illegible] రోజా తిరుపతి విమాన శ్రయంలో కూడా పివి రాజశేఖర రెడ్డి మీద మాట పడనివ్వ లేదు. ముఖ్య మంత్రికి కోపం పట్టరాలేదు. ఏమి చేయాలో తెలియక, రాజీనామా పత్రం పంపారు. దాన్ని చూసైనా ప్రధాని సమస్య తీవ్రతను అర్థం చేసుకుంటారని భావించారు. కానీ అది జరగక పోగా హైదరాబాదుకు వచ్చిన తర్వాత పిసిసి సమావేశంలో పివి దీన్ని తేల్చి పారేస్తూ మాట్లాడారు. ఇందులో బాధ పడాల్సిందేమీ లేదని, రాజకీయాలలో ఇటువంటివి సర్వసాధారణ మని అన్నారాయన. తర్వాత రాజ్ భవన్‌లో ముఖ్య మంత్రి, ప్రధాని కైపై అలిగి వేరే గదిలో వెళ్లి కూర్చున్నారు. పిల్చినా రాలేదు. పివి - మంత్రి రోశయ్యను పిలిపించి, రాయబారం పంపారు. బలవంతంగా భోజనం టేబుల్ దగ్గరకు వచ్చినప్పటికీ విజయ భాస్కర రెడ్డి అలక తీరలేదు. [illegible] పివి చాలా సేపు [illegible] తాను ఇంత కంటే [illegible] అవమా[illegible] ఎదుర్కొన్నా[illegible] కాని అధికారంలో వున్నప్పుడు ఇటువంటివి దిగ మ్రింగి సమయం కోసం ఎదురు చూడాలి తప్ప కోపం పనికి రాదని సర్ది చెప్ప జూశారట. కాని, గ్రామ స్థాయి నుంచి కక్షలు, కార్పణ్యాలు రక్తంలో జీర్ణించు కొని పోయిన, రాయలసీమ పౌరుషానికి ప్రతి రూపమైన విజయ భాస్కర రెడ్డి ససేమిరా వినిపించు కోలేదు.

రాజశేఖర రెడ్డికి షోకాజ్ నోటీసు ఇస్తే, రాజీనామా ఉప సంహరించు కుంటారని రోశయ్య రాయబారం నెరపాడట. పివి అందుకు ఒప్పుకోలేదు. రాజశేఖర రెడ్డి ఏమి తప్పు చేశాడని చర్య తీసుకోవాలి? సభ బాగా జరిపించాడు. అన్ని వేల మందిలో ఎవరో ఏదో అంటే అందు కాయన్ను తప్పు పట్టడం అన్యాయ మౌతుందని పివి అభిప్రాయ పడ్డారట. ముఖ్య మంత్రి పంతం చూసి, తర్వాతైనా పివి మనసు మార్చు కుంటాడని గురువారం రాత్రి వరకు ఎదురు చూశారు. ఢిల్లీ నుంచి చలనమే లేదు.

పివి గారు అదే వేదిక పై నుంచి ఇటువంటి అల్లరి చేష్టలు తప్పు అని ఒక్క మాట అని వుంటే తనకు గౌరవం మిగిలేదని; ఆ తప్పును ఖండించక పోగా వైఎస్‌ను సమర్థించడం తనను చావు దెబ్బ తీయడమేనని విజయ భాస్కర రెడ్డి మధన పడుతున్నారు. తన పట్ల, తన ప్రభుత్వం పట్ల పివి అంతర్యం, అభిప్రాయం ఏమిటో అర్థం కాని అయోమయంలో తాను పదవిలో కొనసాగడం అనవసరమని ఆయన భావిస్తున్నారు.

జనవాణి

(3 వ పేజీ తరువాయి)

[illegible] అర్థాంతరంగా [illegible]కి ఈ పథకం పై కోపం మంచు [illegible] సరికొత్త ఆదేశ[illegible] [illegible] ఇంటి వెస్ మట్టం వరకు కట్టుకున్నారో సహాయం అంద జేస్తా మంటున్నారు. ఈ విధానం వల్ల ఏ ఒక్క పేద వాడూ పక్కా గృహాలు కట్టించు కోలేక పోతున్నాడు. [illegible] రెక్కాడితే గాని డొక్కాడని అభాగ్యజీవుల పాలిట శాపమయ్యింది ఈ జి.వో. దీని అమలులోగల కష్ట నష్టాలు గమనించి పాత విధానాన్ని కొనసాగించాలని మనవి.

నెల్లూరు. -షేక్ గౌస్‌మొహియుద్దీన్

నెల్లూరు సబ్ జడ్జి కోర్టులో

E.P. No. 29 of 90
O.S. No. 94 of 80

కర్నాటి లక్ష్మయ్య -డిక్రీహోల్డర్ [illegible]

Vs

చల్లా రాధాకృష్ణయ్య -జడ్జిమెంట్ డెటార్ [illegible] యీ క్రింద ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తులను [illegible] 26.9.94 తేదిన ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల లోపల బహిరంగముగా వే[illegible] వేయబడును. పాడదలచిన వారు పాల్గొన వచ్చును.

షెడ్యూలు

ఐటమ్ నం. 1: నెల్లూరు డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్, నెల్లూరు సబ్ రిజిస్ట్రీ, నెల్లూరు టౌన్ రంగ నాయకుల పేట, పెద్ద తోట వారి వార్డు నం. 7, డోరు నం. 191/బి, 12 3/4 అంకణముల ఖాళీ స్థలము ఇందులో 10 అంకణముల మిద్దె యిల్లు, [illegible] మిద్దె యింటికి అమర్చ బడి [illegible] వాటితో సహా ఈ క్రింది హద్దులలో

తూర్పు: మూర్తి గారి తాటి ఆకుల కప్పు ఇల్లు; దక్షిణం: చల్లా శేషయ్య యింటి స్థలం; పడమర: రాజవీధి; ఉత్తరం: ముంగర ఈశ్వరమ్మ యిల్లు మరియు ఖాళీ స్థలం నెల్లూరు సబ్ జడ్జి ఐ.ఎ. నం. 196/91 లో ఆర్డరును అనుసరించి చల్లా నారాయణయ్యకు ఏర్పడిన దారి హక్కుకు లోబడి

వాటి విలువ రూ. 15,000.00 లు

అమీనావిలువ రూ.1,40,000.00 లు

ఐటమ్ నం. 2: నెల్లూరు డిస్ట్రిక్టు రిజిస్ట్రేషను, ఇందుకూరు పేట సబ్ రిజిస్ట్రీ పున్నూరు గ్రామము, పట్టా నెం. 310, సర్వే నం. 80 నందు కల య2.20 సెంట్లులో ఈ దిగువ హద్దులలో య 0.55 సెంట్లు

తూర్పు: చల్లా రమణమ్మ భూమి; దక్షిణం: ఉడతా రమణయ్య భూమి; పడమర: కాలువ; ఉత్తరం: కాలువ

వాటి విలువ రూ. 4,000.00

అమీనా విలువ రూ. 6,600.00

గమనిక: ఇ.పి. ప్రకారము పై ఆస్తుల పైన ఎటువంటి పరాధీనములు కాని అడుమానంలు కాని లేవు

వేలము 26.9.94 తేది

తదుపరి విచారణ 3.10.94 తేది

డి. హనుమంతరావు
డిక్రీ హోల్డరు అడ్వకేటు, నెల్లూరు.

ప్రకటన

నెల్లూరు రూరల్ మండలం మాదరాజు గూడూరు గ్రామంలో గల ఇల్లు సిమెంటు రేకుల రూములు 3 చుట్టిల్లు, ఇంటి వెనుక తోట, గోడౌన్, అగస్థీశ్వర స్వామి దేవాలయమునకు పడమర వైపున వున్న షుమారు 60 సెంట్ల తోట, మాదరాజు గూడూరు బ్రాంచి రోడ్డు వద్ద 91/2 ఎకరాల మాగాణి భూమి, రెండు మోటారు పంపులు ఇతర స్థిర ఆస్థులు నా స్వాధీనములో నా హక్కు భుక్తములలో వున్నవి. పై ఆస్తులను ఎవరైనా కొన్న చెల్లనేరవు. నేను తీసుకొను సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

ఎ. శ్రీనివాసులు రెడ్డి
మాదరాజు గూడూరు

నెల్లూరు మోటార్ ఆక్సిడెంట్స్
క్లెయిమ్స్ ట్రిబునల్
(Dist. Judge) కోర్టులో

I.A. No. 144/94
O.P. No. 609 / 91

APSRTC rep by its M.D., Hyderabad - Petitioner

Vs

1. Sk. Chand Basha
2. United India Insurance Co. Ltd - Respondents
3. B. Narayana Reddy- Proposed Party

Proposed Party Address:
B. Narayana Reddy (Lorry Owner bearing registration No. AAN 8589)
S/o.Rami Reddy,
Arunachalam Street,
Stonehousepet, NELLORE

పై నంబరున పిటీషనరు నష్ట పరిహారము నిమిత్తం పై O.P. ని దాఖలు చేసియున్నారు. I.A. No. 144/94 లో మిమ్ములను Proposed Party గా చేర్చియున్నారు. ఈ పిటీషన్ విషయమై మీకు ఏలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల వాయిదా తేది 20.9.94 మీరు గాని, మీ బదులు గాని లేదా వకీలు ద్వారా గాని ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టులో ఉ. 10.30 గంటలకు దాఖలు చేసుకొన వలెను. లేని యెడల మీ పరోక్షములో పై కేసు తీర్మానించబడును.

యం. రామచంద్రారెడ్డి
పిటీషనర్, అడ్వకేట్
16/1683, రామమూర్తినగర్, నెల్లూరు -3.

నెల్లూరు సంగతులు

(4 వ పేజీ కొరకు)

చెప్పారు. నక్సలైట్లనే ప్రభుత్వం కనికరించి వదులు తున్నది. వాతో కలసి పనిచేసే సిబ్బంది పై వాకెందుకు కక్ష అన్నారు. సిబ్బందికి ప్రాథమిక సౌకర్యాల గూర్చి అడిగే హక్కుంది. దాని కోసమే స్టోర్స్, డిస్పెన్సరీ ప్రారంభించాము. 5 లక్షల విలువ చేసే సామగ్రి, డాక్టర్ త్వరలో ఇక్కడకు రాబోతున్నారు. స్కూల్ త్వరలో ఏర్పాటు చేస్తున్నాం. ఇళ్ళ స్థలాలు, గ్యాస్ కనెక్షన్ల విషయంలో తప్పక సంబంధిత అధికారులతో మాట్లాడి విజయం సాధించ గలనన్న ధీమా వ్యక్తపరిచారు. సంఘంలో మంచి, చెడులు వున్నట్లే పోలీసుల్లో మంచి వారు, చెడ్డ వారున్నారు. పత్రికల్లో వార్తలకు నేనెంతో విలువిస్తాను. వారి సహాయంతోనే ట్రాఫిక్, మట్కా, సింగిల్ నెంబర్ లాటరీలను చక్క దిద్ద గలిగినట్లు చెప్పారు. జిల్లా ఎస్పీగా తల్లి, తండ్రి పాత్ర నిర్వహించక తప్పదని, సిబ్బంది ప్రజలతో మమేకమై పనిచేసి నప్పుడు తప్పక ప్రజల ప్రశంసలు లభిస్తా యన్నారు. ఎస్.పి. దంపతులను అసోసియేషన్ నాయకులు కాలేష, గంగాధర్ సన్మానించారు. పదవీ విరమణ చేయబోతున్న హోమ్ గార్డ్ డిఎస్‌పి నాగన్నను ఎస్‌పి తన చేతుల మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ డిఎస్‌పి లక్ష్మిరెడ్డి, ఆత్మకూరు డిఎస్‌పి రజబ్ ఆలీలు, పలువురు సిఐలు, ఎస్ఐలు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

కళామందిర్ పోటీల్లో విజేతలు

కళామందిర్ సాంస్కృతిక సంస్థ తన 133 కార్యక్రమాన్ని ఆ తేది విజయ వంతంగా నిర్వహించింది. రచయిత, చిత్ర కారుడు కళాసాగర్ సంస్థ వ్యవస్థాపకుడు టి. దాశరథి ఈ సందర్భంగా సన్మానించారు. కృష్ణ కాలేజి అధినేత లతీఫ్, గ్రీన్ సిటీ అధినేత కె.వి. సుధాకర రాజు, ఆర్. పెంచల సింగ్, పి. గోపాల్ నాయుడు ప్రసంగించారు. అనంతరం జరిగిన పోటీల్లో శాస్త్రీయ సంగీతం విభాగంలో జె. కృష్ణ, డాక్టర్ జె. రామ మోహన రావు, సుష్మా గెలు పొందారు. సినిమా పాటల్లో సురేష్, అరుణా విజయ కుమార్, లోహిత వరుసగా మూడు స్థానాలు పొందారు. భరత నాట్య ప్రదర్శనల్లో ఎన్. రోజి, కె. పూర్ణిమ, ఎన్. శైలజ కుమారి, జానపద నృత్యాలలో చిట్టిబాబు, ఎం. ఎం. వినీత విజేతలుగా నిలిచారు. సభానంతరం సారా వ్యసనానికి బానిస అయ్యే వ్యక్తి చేసే పనులకు ప్రతి రూపమైన కను విప్పును నాటికను ప్రదర్శించారు.

అక్కినేని జన్మదినం

సినీ నటుడు అక్కినేని నాగేశ్వర రావు జన్మ దినోత్సవ వేడుకలు సెప్టెంబర్ 21 తేది ఇండియా భవన్‌లో జరుగ నున్నాయి. ఆ రోజు జాతీయ స్థాయిలో సినిమా పాటలు, లలిత సంగీతం, జానపద సంగీతం, రికార్డ్ డాన్స్, ఏక పాత్రాభినయం పోటీలు నిర్వహించ బడతాయి. సినీ రచయిత వెన్నెలకంటి రాజేశ్వర ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి బహుమతు లందజేస్తారు. ఇతర వివరాల కోసం ఎం.డి. బాషా, కార్యదర్శి అక్కినేని ఇంటర్నేషనల్ కల్చరల్ అసోసియేషన్, 16/414, ట్రంకురోడ్డు, నెల్లూరు. చిరునామాకు వ్రాసి తెలుసు కోవచ్చు.

అనియత కేంద్రాలకు ఆర్థిక సహాయం

ప్రభుత్వేతర, స్వచ్ఛంధ సేవా సంస్థలు కలసినిర్వహించే అనియత విద్యా కేంద్రాలకు ప్రభుత్వ సహాయం అందివ్వ నున్నది. ఈ ఆర్థిక భృతి మంజూరుకు జిల్లా విద్యాశాఖాధికారికి దరఖాస్తులు పాఠశాలల విద్యా సంచాలకుల ద్వారా పంపు కోవాలని డి.ఇ.ఓ. భీమన్న కోరుతున్నారు.

ఓటర్లను చైతన్య పరచాలి

దేశంలోని ఓటర్లను జాగృతం చేసే జాతీయ వుద్యమంలో భాగంగా 29 తేది జిల్లా కలెక్టర్ వివిధ స్వచ్ఛంధ సేవా సంస్థలతో సమావేశం నిర్వహించారు. ఓటర్లను విద్యా వంతులు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు తమ ప్రాజెక్ట్ రిపోర్టను సెప్టెంబర్ 10 తేదికి అందివ్వాలని కోరారాయన. ఓటు నమోదు చేసుకోవడం, ఓటు విలువ, స్వేచ్ఛా యుతంగా ఓటు హక్కు వినియోగించు కోవడం, బ్యాలెట్ పత్రాలను వుపయోగించే విధానాన్ని ఓటర్లకు వివరిస్తారు. రహస్య ఓటింగు విధానం, దాని ప్రాముఖ్యత, ఓటును దుర్వినియోగం చేసే వారి పై చట్టపరంగా తీసుకో బోయే చర్యలు, నియమావళి, రాజకీయ పార్టీల ప్రాముఖ్యత, ఎలక్షన్ ఏజంట్లు, పోలింగ్ ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్ల పాత్ర తదితర విషయాల పై స్వచ్ఛంద సంస్థలు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకొని ఓటర్లను జాగృతం చేయాలని కలెక్టర్ కోరారు. సాంస్కృతిక కార్యక్రమాలు సినిమా స్లైడ్లు, వర్కు షాపులు సభలు, సమావేశాలు, కరపత్రాలు, పోస్టర్లు తదితర ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తారట. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి. నారాయణ, స్పిక్ ఇండియా ప్రతినిధి దిల్‌దార్ సుల్తాన్, నాసా ఇవిఎస్ నాయుడు, ఎస్.వి. కృష్ణయ్య, జాగృతి గోపాల కృష్ణ మూర్తి వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

సుందరకాండ

4 పేజి కొరకు

ఫలాన్ని పొందు తాడన్న సత్యాన్ని సుందర కాండ చాటి చెబుతుందన్నారు. కార్య సాధనకు పూనుకొన్న వారికి శరీర బలం బౌ బుద్ధి బలం మాత్రమే చాలదుఎ ఈర్ష్యా పరులను కూడా అనుకూలింప చేసుకోవాలని సూచించి వుపన్యాసం ముగించారాయన. సభా పోషకులు స్వయంపాకుల శ్రీనివాసులు తొలుత స్వాగతం చెప్పి వుపన్యాసకుడ్ని సత్కరించారు. గోనుకొండ వెంకట సుబ్బయ్య వెంకట శేషశాస్త్రి, జీవిత విశేషాలు వివరించడమే గాక, ముఖ్య వక్తను సభకు పరిచయం చేశారు.

గ్రంథసమీక్ష

4 పేజి కొరకు

నవలకు పెట్టిన నామకరణం సార్థకమైనది.

ప్రతి పేజీ ఆసక్తికరం, ఆద్యంతం సస్పెన్సుభరితం అయిన ఈ నవలను సాధ్యాసాధ్యాలను ప్రశ్నించకుండా, వాస్తవికతను ప్రస్తావించకుండా చదివితే మహాద్భుతమైన థ్రిల్ పొందవచ్చు.

జిల్లావార్తలు

5 పేజి కొరకు

ప్రారంభించారు. నెల్లూరు ఎమ్మెల్యే ఆనం. రెడ్డి, ఎమ్పీ మాగుంట సుబ్బరామ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అందరికీ అందుబాటులో వుండే రీతిన తుమ్మగుంటలో కళ్యాణ మండపాన్ని నిర్మిస్తానని మాగుంట సుబ్బరామ రెడ్డి ఈ సందర్భంగా వాగ్దానం చేసారు. లక్ష కుంకుమార్చన కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలు విచ్చేసారు. ఈ మూడు రోజుల పాటు వచ్చిన భక్తులకు బత్తిన కుమార స్వామి రెడ్డి అన్నదానం చేసారు. ఈ కార్యక్రమాలు విజయ వంతం మయ్యేందుకు ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ వై. రాధాకృష్ణా రెడ్డి బాగా శ్రమించారు.

గ్రామీణ ఉపాధికి 94 లక్షలు

గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద గ్రామాలలోని ఉపాధి లేని వ్యవసాయ కార్మికుల కొరకు కావలి మండలానికి 9.4 లక్షల రూపాయలు మంజూ రయ్యాయి. గ్రామాలలోని వివిధ పనులను కూలీలు తమకు తామే నేరుగా చేపట్టి పూర్తి చేస్తారని, పనులలో కాంట్రాక్టర్ల ప్రమేయం వుండదని కావలి ఇన్‌ఛార్జి ఎమ్మార్వో చార్లెస్ రాజశేఖర్ చెప్పారు. ఈ పనులను ముగ్గురు సభ్యులతో ఏర్పాటైన గ్రామ కమిటీ చేపట్టి పూర్తి చేస్తుంది. పొదుపు లక్ష్మి పథకం గ్రూపు సభ్యురాలు ఒక మెంబరు ఈ కమిటీలో వుంటారు.

కావలి నుండి బి.జె.పి. పోటీ

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కావలి నియోజక వర్గం నుండి భారతీయ జనతా పార్టీ పోటీ చేస్తుంది. ప్రస్తుతం కావలి శాఖ పార్టీ అధ్యక్షుడుగా పనిచేస్తున్న కందుకూరి వెంకట సత్యనారాయణను అభ్యర్థిగా ఏకగ్రీవంగా నిర్ణయించారు. సత్యనారాయణ విలేఖరులతో మాట్లాడారు. కాంగ్రెస్, తెలుగు దేశం పార్టీల పని తీరు పట్ల ప్రజలు విసుగెత్తి పోయారని, కావలి కాలువ త్రవ్వకంలోనూ, పూడిక తీత పేరులోనూ లక్షలాది రూపాయలు దుర్వినియోగం జరిగినా పై రెండు పార్టీలు ప్రస్తావించ లేదని మున్సిపాలిటీలో అధికారంలో వున్నప్పుడు రెండు పార్టీలూ ప్రజల సొమ్మును దోచుకు తిన్నాయని చెప్పారు. మంచి నీటి ఎద్దడి నివారణ పేరుతో ప్రతి యేటా లక్షలాది రూపాయలు మ్రింగ మింగారని, బైపాస్ రోడ్డు పై ప్రయత్నించకరాజకీయులకే పరిమిత మయినట్లు విమర్శించా రాయన.

శివారెడ్డి పద్యాలు

జమీన్‌రైతు

తప్పులుందవచ్చుతండోపతండాలు,
కాదనన్ను,నేనులేదనన్ను
నైయ్యమైనచెయువునాపద్యగద్యాలు
నీదుఅండదండనీవులేక !

ఏపార్టీనెగ్గుద్ది

ఎన్నికల్లోరేపుఏపార్టీనెగ్గుద్ది
అనఠేండి కవికి అన్నితెలుసు
కాంగిరేసుగెలుపుఖాయమ్ము!న్యాయమ్ము
నిజముబయటపెడితెనిష్ఠూరము!

ఎక్కడుందోసైకిలేదుందోయెరజండ
కానరావడంలేకళ్ళుపొరలు
లేసిపోన్కిశమలుదేనిగ్గవిశ్రాంతి
పనరమ్ము కవికిజబజరూరు!

పంచాంగం

3 తేది శనివారము శనిత్రయోదశి

5 తేది సోమవారము ఉపాల్యాయ దినోత్సవము

9 తేది శుక్రవారము వినాయక చతుర్థి

ముహూర్తములు

8 తేది గురువారం ఉదయం 7.45 గంటలకు కన్యాలగ్నమున ఉపనయన వివాహ వ్యాపార, వివాహములకు సుముహూర్తము లున్నవి.

సెప్టెంబరు తిథులు

శ్రావణ బహుళ

తే 3 శని త్రయోదశి రా.గ 2.20 వ
తే 4 ఆది చతుర్దశి రా.గ 1.38 వ
తే 5 సోమ అమావాస్య గ 12.30 వ

శ్రావణశుద్ధ

తే 6మంగళ పాడ్యమి రా.గ 11.00 వ
తే 7 బుధ విదియ రా.గ 9.11 వ
తే 8 గురు తదియ రా.గ 7.05 వ
తే 9 శుక్ర చతుర్థి రా.గ 4.45 వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.

నీటిమట్టం

కనిగిరి రిజర్వాయరు	10.3 అ
సర్వేపల్లి రిజర్వాయరు	5.3 అ
నెల్లూరు చెరువు	11.9 అ

నెల్లూరు బజారు

మొలగొలుకులు	
9672	3,500/-
9674	3,800/-
ఐ.ఆర్. 20	3,200/-
సన్నాలు	3,100/-
మొలగొలుకు బియ్యం 70 కి	550/-
బంగారు సవర 8 గ్రా	3,520/-
వెండి 10 గ్రా	70/-

సితారకు అరెస్ట్ వారెంట్

న్యాయానికి, చట్టాలకు ఎవరూ అతీతులు కారు. ఈ విషయం కొందరు సినిమా తారలకు తెలీదు. సితార ఒక కొత్త కారు కొనడానికి మద్రాసు అశోక్ నగర్‌లోని శివలింగం అనే ఫైనాన్షియర్ దగ్గర్నుంచి లక్షా యాభైవేల రూపాయల రుణం తీసుకుంది. అది చెల్లించడానికి వాయిదా తేదీలతో ఆమె ఇచ్చిన అయిదు చెక్కులలో నాలుగు బ్యాంక్ నుంచి తిరిగొచ్చాయి. దానితో శివలింగం మద్రాసు సైదాపేట కోర్టులో దావా వేశాడు. విచారణకు సితార హాజరవలేదు. దరిమిలా ఆమెను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచవలసిందిగా మెజిస్ట్రేట్ సీతారామన్ ఆదేశించారు.

రజనీకాంత్ నిర్ణయం

తాను నటించే చిత్రాలను ఒక ఏరియాకు కొనుగోలు చేసిన బయ్యర్ మరో కొనుగోలు దారునికి అమ్మడానికి వీల్లేదు అనే షరతు పెడుతున్నాడు రజనీకాంత్. తనతో చిత్రాలు తీసిన నిర్మాతలకన్నా రెండో కొనుగోలు దారుడో, మూడో కొనుగోలు దారుడో ఎక్కువ లాభాలు పొందడం వల్ల తానీ నిర్ణయానికి రాక తప్పడంలేదని రజనీకాంత్ చెప్పారు. రజని ఎలాంటి నిబంధనలను విధించినా సమ్మతిస్తున్నారు ఆయన నిర్మాతలు. తమిళనాడులో అతనికున్న మార్కెట్ అటువంటిది.



ముద్దుల ప్రియుడుతో రమ్యకృష్ణ, రంభ

'నాగా'తో బంధం విడదీయలేరు!

"సినిమాలకు స్వస్తి చెప్పినా-నేను ఇదివరకటి కన్నా చాలా బిజీగా ఉంటున్నాను" అంటోంది ఇటీవలే మాతృమూర్తి అయిన అమల. 'బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్' అనే జీవకారుణ్య సమితిని ఈమె స్థాపించి, మూగజీవాలకు సేవ చేస్తోంది. పట్టుపురుగుల మృతితో తయారయ్యే పట్టుచీరలను ధరించడం మానేశాను. నాన్ వెజిటేరియన్‌కు ఎప్పుడో టా-టా చెప్పేశాను. నా సేవను మేనకా గాంధీ ఈ మధ్య హైదరాబాద్ వచ్చినప్పుడు చూచి ఎంతగానో మెచ్చుకున్నారు. నిధి సేకరించడానికి నేను అమెరికాలో నాట్య ప్రదర్శనలు ఇచ్చాను- కాని, ఇక్కడ కొందరు లేనిపోని పుకార్లు సృష్టించారు. నాగా(నాగార్జున)కు నగ్మాతో ప్రేమాయణం కట్టబెట్టి, అందుకు విరక్తి చెంది నేను అమెరికాకు వెళ్లిపోయినట్లు కథలు అల్లారు. ఈ విషయాన్ని పత్రికల ద్వారా నగ్మా ఖండించింది కదా? నగ్మా నాకు మంచి ఫ్రెండ్. మా 'నాగా' మొదటిభార్య లక్ష్మి కూడా

> నాగార్జున పై అమల ధీమా!

నాకు ఫ్రెండే. లక్ష్మికి విడాకులు ఇచ్చాకే 'నాగా'ను పెళ్లాడాను. ఇతరుల మనస్సులను బాధ పెట్టేతత్వం కాదు నాది. నాకూ 'నాగా'కూ మధ్య విభేదాలు సృష్టించడం ఎవరి తరమూ కాదు. అంది అమల.

మిథున్ హోటల్లో శ్రీదేవి బసచేయదు

మిథున్ చక్రవర్తి సినిమా హీరో అవకుండా వుంటే పెక్కు హోటళ్ళ అధిపతి అయి వుండేవాడు. ఇతగాడు ఔట్‌డోర్ షూటింగ్‌లకు ఇతర నగరాలకు వెళ్ళినప్పుడు బసచేసే హోటళ్ళ యజమానులను కలుసుకుని, ఆ వ్యాపారం గురించి గంటల తరబడి తెలుసుకునేవాడు. ఆ తర్వాత కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో రెండు హోటళ్లు కొన్నాడు. ఇటీవల ఊటీలో కూడా ఒక హోటల్‌ను నెలకొల్పాడు. హిందీ సినిమా షూటింగ్‌లకు ఊటీ వెళ్లేవారందరూ ఈ హోటల్లోనే బస చేస్తుంటారు- ఒక్క శ్రీదేవి తప్ప. ఆమె గతంలో మిథున్ చక్రవర్తిని మనువాడబోతోందని కొన్ని పుకార్లు పుట్టాయి. అందుకేనేమో ఆమె మాత్రం వేరే హోటల్లో బస చేస్తుంటుంది.

హిందీ "కర్తవ్యం"కు పన్నుమినహాయింపు

విజయశాంతితో బుచ్చి వాస్త్రవ్యుడు ఎ.ఎం.రత్నం హిందీలో నిర్మించిన 'తేజస్విని ఐ.పి.యస్' చిత్రానికి మహారాష్ట్ర ప్రభుత్వం వినోదపు పన్ను రద్దు చేసింది.

మీనాక్షి శేషాద్రికి కళ్యాణం

మీనాక్షి శేషాద్రి ఈ మధ్య నటించిన చిత్రాలు చాలా వరకు అపజయం పొందాయి. ఇక తాను పెళ్ళి చేసుకోవాలని నిశ్చయించుకుంది. వరుడు నీలకాంత్ నాగరత్నం. మద్రాసులో వర్తకుడు. ఇద్దరి జాతకాలూ కలిశాయని తెలిశాక ఇద్దరి వైపు పెద్దలూ ఈ వివాహాన్ని నిశ్చయించారు. ఇక మంగళవాద్యాలే తరువాయి-

చలన చిత్ర మృత్యుంజయ మహాయజ్ఞం

ఈ రోజుల్లో కొందరు ఛాందసుల మూలంగా యజ్ఞయాగాదులకు సైతం విలువ లేకుండా పోతోంది. వీడియో, టెలివిజన్, శాటిలైట్‌ల బారినుంచి, ఇటీవల పదునెక్కిన సెన్సార్ కత్తెర బారినుంచి, చలన చిత్ర రంగాన్ని పరిరక్షించేందుకు ఎ.రాజారామ్ అనే తమిళ దర్శక నిర్మాత ఆగస్ట్ 24 న మద్రాసు నందనంలోని సాయిబాబా శరణాశ్రయంలో 'సినిమా పునరుద్ధరణ మృత్యుంజయ స్వర్గ ఆకర్షణ మహాయజ్ఞాన్ని' నిర్వహించి, తనకు తాను తృప్తి చెందాడు. ఈ యజ్ఞానికి హాజరవ్వాల్సిందిగా సినిమా తారలకు, చలన చిత్ర ప్రముఖులకు ఆయన ఆహ్వానాలు పంపాడట. ఒక్కరైనా రాలేదు. "ఎవరూ రాక పోతే ఏమి? యజ్ఞాన్ని విజయ వంతంగా నిర్వహించాను అన్నాడట రాజారామ్.

బాలు కుమార్తె మంచిపాట పాడింది!

ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం పుత్రిక పల్లవి 7ఏట నుంచి అడపా దడపా సంగీత కచ్చేరీలలో పాల్గొంటుండేది. మద్రాసు మీనాక్షి కాలేజీలో బి.ఎస్.సి (జువాలజీ) పట్టా పొందాక ఈమె న్యూయార్క్‌లో 'రేడియోలజీ టెక్నాలజీ'లో మూడేళ్ల శిక్షణ పొంది, ఇటీవలే మద్రాసుకు తిరిగొచ్చింది. 'కాదలణ్' అనే తమిళ చిత్రంలో 'కాదలిక్కుం పెణ్ణిన్ కైయిలే' అనే పాట పాడింది. ఎ.ఆర్.రెహమాన్ సంగీత దర్శకుడు. శ్రోతల రెస్పాన్స్ ఎలా ఉంటుందో చూడాలి. అయినా, నేను భవిష్యత్తులో ఏమి చెయ్యాలో ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు అన్నది పల్లవి. ఆమె పాట విన్నవారంతా చాలా బాగా పాడిందని మెచ్చుకున్నారు. గాయనిగా ఆమెకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని కూడా ఆశిస్తున్నారు.

తెలుగులో వాల్ట్ డిస్నీ కార్టూన్‌లు

వాల్ట్‌డిస్నీ కార్టూన్‌లను తెలుగులో అందజేసే హక్కులను డి. రామానాయుడి సురేష్ సంస్థ పొందింది.

కలెక్షన్‌ల తగ్గుదల

ఇటీవల మన రాష్ట్రంలోని వారాష్ అన్ని థియేటర్లలోనూ టిక్కెట్ల ధర విపరీతంగా పెంచడం వల్ల పెక్కు కొత్త చిత్రాల వసూళ్ళు తగ్గినందుకు నిర్మాతలు, పంపిణీ దారులు ఆందోళన చెందుతున్నారు. "కాఫీగింజల ధర పెరిగినా కాఫీ తాగకుండా ఉండలేరుగాని, సినిమా టిక్కెట్ ధర పెరిగితే, సినిమా చూడకుండా ఉండగలరు!" ఇది ఒక చిత్ర ప్రముఖుని వ్యాఖ్య.

ఇంద్రజ స్టేట్‌మెంట్- తారల మండిపాటు!

"ఆర్టిస్టు అన్న తర్వాత మడికట్టుకుంటే ఎలా? ఎక్స్‌పోజింగ్ విషయంలో నాకు లిమిటేషన్స్ లేవు. అవసర మైనప్పుడు సెక్సీగా చెయ్యనంటే అరిసేకాదు. నేను డెఫినిట్‌గా చేస్తాను. నేను ఫ్రాంక్‌గా మాట్లాడతాను" అని యమలీల, జంతర్‌మంతర్ చిత్రాలలో నటించిన ఇంద్రజ ఇచ్చిన స్టేట్ మెంట్లకు కొందరు తారలు చాలా బాధపడ్డారు. "ఆమె ఫ్రాంక్‌నెస్ బండపడ. మాంసం తినేవాళ్ళుమెడ చుట్టూ ఎముకల దండ ధరిస్తారటండీ? పబ్లిసిటీ కోసం మరీ ఇంత బరితెగించి స్టేట్‌మెంట్లు ఇస్తుండ బట్టే ఇతర ఆర్టిస్టులు ప్రేక్షకుల దృష్టిలో చులకనై పోతున్నారు. అని ఒక పేరుమోసిన తార తన బాధను వ్యక్తంచేసింది.

'అడవి'.. పేరుతో సినిమాలు

"అడవిదొర"గా శోభన్‌బాబు నటిస్తుంటే, "అడవిరాణి"గా విజయశాంతి నటిస్తోంది. "అడవి..." టైటిల్స్‌తో మరికొన్ని చిత్రాలు ప్రారంభం కానున్నాయి.

బూతుబుంగ మా వూరి మా రాజు

> చిత్రసమీక్ష
>
> గ్రిద్దలూరు గోపాలరావు

గణేష్ పాత్రో మంచి మాటల రచయిత. చిన్నచిన్న వాక్యాల్లో పెద్ద పెద్ద భావాలు దొర్లించగల మేధావి. అటువంటి రచయిత "మావూరి మారాజు" చిత్రంలో మొదటి భాగంలో హీరోయిన్ జానకి (ప్రియారామన్) చేత ద్వంద్వార్థపు మాటలు పలికించాడు. ఇవి చాలా అసభ్యకరంగా వున్నాయి. ఇటువంటి మాటలు, దర్శకత్వంలో అగ్రశ్రేణిలో నిలిచి వున్న కోడిరామకృష్ణ వ్రాయించి వుంటాడా? ఆయన వ్రాయించలేదే అనుకుందాం. అయితే గణేష్ పాత్రో వ్రాసిన నీచమైన మాటలనుఎలా అంగీకరించాడు? వ్యాపారధోరణితో ఒక మంచి రచయిత, ఒక ఉత్తమ దర్శకుడు ఇంత నీచానికి దిగజారడం శోచనీయం. ఇటువంటి విషయాల్లో మహిళా సంఘాలు ఇటువంటి దర్శక రచయితలకు సంస్కారం నేర్పడం ఎంతైనా అవసరం.

ఈ అసభ్యత మినహా మిగతా చిత్రాన్నంతా సజావుగా నడిపారు. తమిళంలో విజయం సాధించిన "అరుణ్ మణికొళ" చిత్రకథఆధారంగా ఈ చిత్రాన్ని కొల్లి వెంకటేశ్వరరావు, ఎస్. అదిరెడ్డి నిర్మించారు. మొత్తం చిత్రం పల్లెవాతావరణంలో రూపుదిద్దుకుంది. ఇందులో కథానాయకుడు సూరిబాబు పాత్రను అర్జున్ పోషించాడు. ఒకనాడు కోడిరామకృష్ణ దర్శకత్వంలో తెలుగు

కొరవ 10వ పేజీలో

నెల్లూరు సబ్ జడ్జి కోర్టులో

E.P. No. 72 of 89 :: అసలు O.S. No. 51 of 88

గంగినేని రంగారావు -వాది / డిక్రీహోల్డరు Vs గొరినేని వెంకయ్య మరియొకరు -ప్రతివాదులు/జడ్జిమెంటు డెటార్లు

ఈ క్రింద కనుపరచిన ప్రతివాది తాలూకు స్థిరాస్తులను పై కోర్టు యెదుట 26.9.94 వ తేదిన ఉదయం 10.30 నుండి 5.00 గంటల లోపల బహిరంగంగా వేలము వేయబడును. పాటలో పాల్గొన దలచిన వారు ఆ దినం హాజరుకావచ్చును.

వేలం పాటల నెంబరు	లాటు నెంబరు	ఆస్తి వివరము	తీర్పు రుణస్తుని బాధ్యత
1.		నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు యిలాకా నెల్లూరు సబ్ డిస్ట్రిక్టులో చేరిన ఇందుకూరు పేట సబ్ డిస్ట్రిక్టులో చేరిన పెద్ద చెరుకూరు ఇందుకూరుపేట మండలంలో సర్వే 4/3Bకి హద్దులు. విస్తీర్ణం యి 44 సెంట్లు సరిగా గల 2660 చదరపు మీటర్లు ఖాళీ స్థలం యిందుకి హద్దులు. తూర్పు: గొరినేని మోహన రావు; దక్షిణం: గొరినేని వెంచమ్మ; పడమర: శ్మశానం; ఉత్తరం: కోడూరు రోడ్డు యీ హద్దులలోని స్థలం సుమారు యం. 44 ట్లు. DHR క్రయం రూ - 10,000/- అమీనా ధర రూ. 22,000/-	E.P. దాఖలా చేసే నాటికి 35,253=96 దరిమిల్లా వడ్డీ, ఖర్చులు. రావలసి వున్నవి
2.		నెల్లూరు రి.డి. యిలాకా నెల్లూరు స.డి.లో చేరిన కనుపూరు బిట్టు - 2 నెల్లూరు మండలం	కనుపూరు V.A.O. 1.10.93 వ తేది నాడు యిచ్చిన సర్టిఫికేటు ప్రకారం రూ. 790/- శిస్తుకు లోబడి

	S.No.	విస్తీర్ణం	అనుభవం		DHRValue	Amin Value
(1)	67/1B	0.83	0.83	మాగాణి	Rs.50,000/-	12,450/-
(2)	516/A	0.40	0.40	మాగాణి	Rs. 4,000/-	6,000/-
(3)	97/61	0.02	0.02	మాగాణి	Rs. 1,000/-	300/-
(4)	98/1B3	0.52	0.52	మాగాణి	Rs. 5,000/-	7,800/-
(5)	972/B1	1.85	0.45	మాగాణి	Rs. 5,000/-	6,750/-

హద్దులు: తూర్పు గొరినేని బలరామయ్య; దక్షిణం: కాలువ; పడమర: గొరినేని శ్రీహరి భూమి; ఉత్తరం: కుడితిపూడి గోపాలయ్య భూమి.

(6)	60/A	1-51	0.39	మాగాణి	4,000/-	5,850/-

హద్దులు: తూర్పు వీరపల్లి మస్తానయ్య భూమి; దక్షిణం: గొరినేని వెంకట కృష్ణయ్య భూమి; పడమర: గొరినేని రమణమ్మ భూమి; ఉత్తరం: గొరినేని వెంకటేశ్వర్లు భూమి.

(7)	521/C	1-22	0.41	మాగాణి	4,000/-	6,150/-

హద్దులు: తూర్పు వల్లూరు వెంకయ్య భూమి; పడమర: వల్లూరు వెంకయ్య; దక్షిణం: గొరినేని సుందరయ్య భూమి ఉత్తరం: డొంక

(8)	567/H4	0-34	0.34	మాగాణి	2,000/-	5,100/-
(9)	567/A2	0.10	0.10	మాగాణి	1,000/-	1,500/-
(10)	578/B	0.42	0.40	మాగాణి	3,000/-	6,000/-

హద్దులు: తూర్పు మరియు దక్షిణం: గొరినేని బలరామయ్య భూమి. పడమర: కాసా గోపాలయ్య భూమి; ఉత్తరం: కాలువ

(11)	99/C	0.67	0.67	మాగాణి	5,000/-	10,050/-
(12)	55/A	1.17	0.58	మెట్ట	1,000/-	5,800/-

హద్దులు: తూర్పు: గొరినేని వెంకటేశ్వర్లు భూమి; దక్షిణం: పొరంబోకు; పడమర: గొరినేని రమణయ్య భూమి; ఉత్తరం: గొరినేని గోపాలయ్య. గొరినేని సుందరయ్య భూమి.

(13)	522	1.77	0.40	మాగాణి	1,000/-	600/-
(14)	566A/4	0.82	0.82	మెట్ట	1,000/-	8,200/-
(15)	578D/1	0.53	0.53	మెట్ట	1,000/-	5,300/-
(16)	567A/2	0.19	0.19	మాగాణి	1,000/-	1,900/-
(17)	568A/2	0.05	0.05	మాగాణి	500/-	2,500/-
(18)	241D1/2	0.28 B&T	0.28	మాగాణి	1,000/-	2,800/-
(19)	241D3/2	0.25 B&T	0.25	మాగాణి	1,000/-	2,500/-
(20)	268B/2/1	0.88B&T	0.60	మాగాణి	5,000/-	6,000/-

హద్దులు: తూర్పు: అయిటి గోపాలయ్య భూమి; దక్షిణం: తాళ్ళూరు సుందరయ్య భూమి; పడమర: పంట కాల్వ; ఉత్తరం: కుడితిపూడి మస్తానయ్య భూమి.

నెల్లూరు రి.డి. యిలాకా నెల్లూరు స.డిలో చేరిన కనుపూరు Bit I

21.	267/A	0.51	0.51	మాగాణి	2,000/-	7,650/-
22.	267/B2	0.45	0.45	మాగాణి	2,000/-	6,750/-
23.	18/2	2.50	2.50	మెట్ట	2,000/-	25,000/-
24.	28/2	2.50	0.93	మెట్ట	2,000/-	9,300/-
25.	62/B	1.05	1.05	మెట్ట	1,000/-	10,500/-
26.	76/B	0.03	0.03	మెట్ట	200/-	300/-
27.	182/B	0.76	0.35	మెట్ట	2,000/-	350/-

హద్దులు: తూర్పు: కటారు పనమ్మ; దక్షిణం: కడియాపు సీతారామయ్య భూమి: పడమర: గొరినేని శ్రీహరి భూమి; ఉత్తరం కటారు పనమ్మ భూమి. పూర్తి విస్తీర్ణం 1-2 అయిటములు కలసి యి 16.06 ట్లు. క్రయం రూ. 72,700/-

రిజిష్టరులో వెతుకగా కనిపెట్టబడిన దస్తావేజుల యొక్క వివరము

తారీఖు రిజిష్టరులోని రెఫరెన్సు : లేదు, దస్తావేజు యొక్క వివరములు లేదు

షరా: యీ షెడ్యూలు ఆస్తి పైన యేలాంటి భరణపు హక్కులు గాని అనుమానములు గాని లేవు. సదరు ప్రతివాదుల స్వాధీనములో వుంది. వున్నది కావున యీ ఆస్తిని యేలం వేయుటకు అర్హత అయిన ఆస్తి అయి వున్నది. కావున సదరు ఆస్తిని యేలం వేయుటకు షుత్తర్వు దయ చేయించ ప్రార్థన.

యీ B షెడ్యూలు యావత్తు సంగతులు వాదినైన నేను యెరిగి యదార్థమని తెలియ జేయుచున్నాను.

చతుర్వేదుల శ్రీరామమూర్తి, Advocate for DHR

చిత్రసమీక్ష

(9 పేజీ కొరవ)

తెరపై కథానాయకుడుగా ఒక వెలుగు వెలిగిన అర్జున్ చాలా కాలంగా తెలుగు సినిమా తెరకు మరుగయ్యారు. "జెంటిల్ మేన్"- చిత్రంలో అర్జున్ విజయభేరి మ్రోగించడంతో తెలుగు సినిమా నిర్మాతలు ఆ ప్రతిధ్వనికి మేల్కొని మరలా అర్జున్ వెంట బడ్డారు.

ఈ చిత్రంలో అర్జున్ పోషించిన సూరిబాబు పాత్ర వైవిధ్యంతో కూడుకున్నది. పెద్దరాయుడు వద్ద పాలేరుగా వుంటాడు. మొరటోడుగా కనిపించినా మంచివాడు. పెద్దరాయుడికి నమ్మిన బంటు. పెద్దరాయుడు బ్రహ్మచారి కావడంతో తన కళ్ళముందే గతించిన తన తమ్ముని కూతురు జానకి పెంచుకుంటాడు. జానకి, సూరిబాబును ప్రేమిస్తుంది. ఆ ప్రేమను సూరిబాబు గుర్తించడు. పెద్దరాయుడు పనిమీద బస్తీకి వెళ్ళిన సూరిబాబు, వేశ్యా గృహం నుంచి పారిపోయి వచ్చి తన శరణు కోరిన సత్యవతికి (సౌందర్య) ఆశ్రయం కల్పిస్తాడు. తన ఊరికి తీసుకొచ్చి ఒక ఇంట్లో వుంచి సర్వం ఆమెకు సరఫరా చేస్తుంటాడు. తన కుమారుడు ఒక ఇంటివాడైతే బాగుండునని కోరుకుంటున్న సూరిబాబు తల్లి లక్ష్మి (సుజాత) తన కుమారుని పోషణలో వున్న సత్యవతితో వివాహం నిశ్చయిస్తుంది. ఈ విషయం సూరిబాబుకు చెప్పదు. పెద్దరాయుడు తన జానకికి వివాహం స్థిరపరుస్తాడు. వివాహం రోజు జానకి పెళ్ళిపీటల మీదనుంచి లేచి వెళ్ళి సూరిబాబు గుండెల మీద వాలిపోతుంది. సూరిబాబును తప్ప మరొకర్ని పెళ్ళాడనని పట్టు బట్టడంతో పెద్దరాయుడు జానకి పెళ్ళి సూరిబాబుతో జరిపిస్తాడు. అది తెలిసిన తల్లి నిర్ఘాంత పోతుంది. తన ముఖం చూడవద్దని కొడుకును తరిమేస్తుంది. సూరిబాబుకు సత్యవతితో వున్న సంబంధం తెలుసుకున్న జానకి పిచ్చిదవుతుంది. దీనికంతా కారణం తానేనని భావించిన సత్యవతి మరలా వ్యభిచార గృహాలకు వెళ్తుంది. కొడుకు దూరం కావడంతో తల్లి దుఃఖభారంతో మరణిస్తుంది. తన తల్లి దండ్రుల చావుకు కారణం తన పెదనాన్న, పెదరాయుడేనని జానకి తెలుసుకుంటుంది. ఈ విషయం తెలుసుకున్న సూరిబాబు దుష్ట శిక్షణ జరిపి, ఆ ఊరి ప్రజల మన్ననలు పొంది, అందరిచేత "మావూరి మారాజా" అనిపించుకుంటాడు.

పాలేరు సూరిబాబు సేవాధర్మం, ఒక వ్యభిచారిని ఆదరించడం, సూరిబాబుతో జానకి పెళ్ళి జరపడం, సూరిబాబు సత్యవతిపెళ్ళి ఆగడం, జానకి పిచ్చిది కావడం, సూరిబాబు తల్లి మరణించడం, దైవసమానుడుగా వున్న పెద్దరాయుడే తన తమ్ముని మరణానికి కారణమని తెలియడం- ఈ సన్నివేశాలన్నీ పట్టుగా అమరాయి. తల్లి సెంటిమెంట్, ప్రియురాలి ప్రేమ, హీరో ఫైటింగ్, ఇద్దరి హీరోయిన్ల శృంగారం, కరుణరసం ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణలు. మధ్య మధ్యలో స్మైల్కస్మిత, కాస్ట్యూమ్ కృష్ణ కామెడీ బాగుంది. రాజ్‌కోటి సంగీతం మధురంగా వుంది. తల్లి చనిపోయినప్పుడు సూరిబాబు పాడిన "అమ్మా సువ్వు [illegible] ఇక్కసారి బ్రతకాలమ్మా నా గుండె చాటుబాధ నీకు చెప్పాలమ్మా"- పాట కంట తడిపెట్టిస్తుంది. ఎమ్. మోహన్ కెమెరా మనోహరం.

గ్రామీణ వాతావరణానికి అనుగుణంగా నడిచిన ఈ చిత్రంలో నటీనటులందరూ సంతృప్తికరంగా నటించారు.

50 ఏళ్ళ క్రితం

3 పేజీ కొరవ

పెద ? లారా ఇదే నాధర్మం!

-ఒకరైతు

వాసిలి

దేవుడు లేడంటారు కమ్యూనిస్టులు. దేవుడు లేకుంటే దేవాలయమెందుకుంటుంది చెప్పండి? అన్ని సమస్యలూ తేలిపోయినవి కాబోలు ఈ సమస్య దగ్గర ఇరుపక్షాలకు తీవ్రసంఘర్షణ ఉదయిస్తున్నది.

-ఒకరు

బుచ్చి

చీట్లాట ఈ [illegible] ఎక్కడబట్టినా బాహాటంగా జరుగుతూవుంది. మా బుచ్చికి చుట్టు ప్రక్కలనుండి వచ్చికూడా దీనాని రెండు, మూడు వేలుదాకా ఓడు గెలుపులు జరుగుతుంటాయి. కొత్తగా వచ్చిన సబ్‌ఇన్స్పెక్టరు చంద్రభూషణంగారు 26వ ఈ చీట్లగాంగీని, చుట్టూ కాపలాకాస్తున్న వారిని అరెస్టుచేసి తరువాత ఆడుతున్న వారిని డబ్బుతోసహా పట్టుకున్నారు. ఇది నోరులేని వారిగొడవ. పెద్దవాళ్ల యీదినాల్లో చీట్లాడడం ఫ్యాషన్ అయిపోయింది. పందలు వేలు దినదినం బచ్చాపెట్టడంకూడా రివాజు య్యింది ఇది కేవలం మా బుచ్చివిషయమేకాదు. ఇవి బడాబడా చేతులు. వీరు పోలీసులకు సాధ్యంకారు. ఇట్టి వారి విషయం కూడా ఏం చెయ్యాలో ఆలోచిస్తే మంచిది.

నెల్లూరు ముచ్చట్లు

యల్లాయపాళెం గ్రామ మునసబు పై అధికార్లు చేవ్రాలు లేకుండా జప్తి నోటీసు పందిపాటి సుబ్బరామరెడ్డిగారికి జారిచేశారని మోసం వగైరా శక్షన్ల క్రింద సుబ్బరామరెడ్డిగారు క్రిమినల్ నల్ దావా చేశారు.

నెల్లూరు జిల్లా కస్తూరిబా స్మారక నిధి కమిటీకి వెంకటగిరి రాజాగారధ్యక్షులుగను, దువ్వూరు నారయణరెడ్డి రేబాల దశరథరామిరెడ్డి, బెజవాడ రామచంద్రారెడ్డిగార్లు ఉపాధ్యక్షులుగను, ఏ.సి. సుబ్బారెడ్డి, వంగల్లు కోదండరామరెడ్డి, పొన్నలూరు వీరరాఘవరెడ్డి, బి.వి.కృష్ణయ్యగారలు కార్యదర్శులుగను, దశరథరామరెడ్డిగారు కోశాధ్యక్షులుగను ఎన్నుకోబడిరి. విరాళములు పంపువారు దశరథరామరెడ్డిగారిపేర పంపవల సిందని కోరుతున్నారు.



ప్రజల సుఖానికి ప్రభుత్వం ఎంత ఖర్చైనా పెడుతుంది; హాలీ వుడ్‌లో ఒక కొండను దిగి, ఎక్కడానికి అమర్చిన ఎస్కలేటర్లు. వాటి నుంచి దిగుతుంటే కొత్త వారికి కళ్లు తిరిగేంత పెద్దవిగా వున్నాయవి.

అమెరికా

(2 వ పేజీ కొరవ)

కౌగిలిలో తన్మయత్వం చెందుతూ, ముద్దులతో మురిపాడా లాడుతుంటారు. పెళ్లి కాని తల్లుల సంఖ్య అపరిమితం. డ్రగ్స్‌కు, విచ్చల విడి అలవాట్లకు బానిస లౌతున్నారు.

పసివయస్సునుంచే పనులుచేసే అలవాటు

అమెరికన్ సమాజంలో ఒక వింత అలవాటు వుంది. పధ్నాలుగేళ్ల వయస్సు దాటిన తర్వాత పిల్లలు తల్లి దండ్రుల పై ఆధార పడరు. ఎక్కడో ఒక చోట పార్ట్ టైం పని చేసి సంపా దించుకొని తమ చదువులకు, ఖర్చులకు తామే సంపాదించు కుంటారు. ఇటు వంటి వారికి గంటకు నాలుగున్నర డాలర్లు (రు. 144లు) కనీస వేతనంగా నిర్ణయించింది ప్రభుత్వం. హోటల్ సర్వర్లుగా, సూపర్ మార్కెట్ సేల్స్‌మెన్‌గా, ఇతర చిన్న చిన్న పనుల్లో యువతీ యువకులే కన్పిస్తారు. చదువుల కోసం, ఉద్యోగావసరాల కోసం వీరు ఆ పసి వయస్సులోనే కుటుంబం నుంచి విడి పోతున్నారు. అంత వరకు ఎంతో ప్రేమగా, ఆర్తిగా పెంచిన తల్లిదండ్రులు పరాయి వారితో సమానమై పోతున్నారు. ఏ కొద్ది శాతం మందో తప్ప, ఆ వయస్సు దాటిన ప్పటి నుంచి తిరిగి తల్లిదండ్రులతో కలసి వుండడం సాధారణంగా జరగదు. చదువులు, పెళ్లిళ్ల పై పిల్లలే నిర్ణయాలు తీసుకుంటారు. పెళ్లి తర్వాత తల్లిదండ్రులతో అసలు సంబంధం వుండదు. వారు వృద్ధులైతే - స్తోమత లేని పరిస్థితిలో ఓల్డేజి హోంలలో పెడతారు. శక్తి వున్న వారు వేరే ఇంట్లో వుంచి పోషిస్తారు. పండుగలు, పబ్బాలకే పలక రింపులు. ఏడాదికి ఒకసారి "థ్యాంక్స్ గివింగ్ డే" అని ఒక పండుగ జరుగు తుంది. అప్పుడు మాత్రం ఎటువంటి వారూ తల్లిదండ్రులను కలుస్తారు.

వీకెండ్‌లోనే శవ సంస్కారం

పెద్దల చావు మరీ దయ నీయమైనది. తల్లి దండ్రులెవరైనా చనిపోతే వెంటనే "ఫ్యూనరల్ హోం"లకు తరలిస్తారు. ఇళ్లలో వుంచరు సెలవు దినాలైన శని, ఆది వారాలు వచ్చే వరకు ఆ శవాలు అక్కడే వుంటాయి. అలాగా వాటి సంగతి పట్టించుకునే తీరిక ఎవరికీ వుండదు. అప్పుడు పత్రికలో ప్రకటన ఇచ్చి; స్నేహితులను బంధువులను పిల్చి; వారితో పాటు తామూ ఫ్యూనరల్ హోంకు వెళ్లి; చావు భోజనాలు ఏర్పాటు చేయడంలో స్పెషలైజ్ చేసిన హోటళ్ల ద్వారా అక్కడే విందు పెట్టించి; పుష్ప గుచ్ఛాలతో శ్రద్ధాంజలి ఘటించి వచ్చేస్తారు. తగల బెట్టడం, లేదా పూడ్చడం ఫ్యూనరల్ కాంట్రాక్ట్ కంపెనీలు చూసు కుంటాయి. కొంత మంది పెద్దలు తమ చావు, దహనం ఖర్చులను ముందు గానే కంపెనీలకు చెల్లించు కుంటుంటారు. కొంత మంది శవపేటికలు, సమాధి స్థలాలు కూడా బ్రతికుండగానే బుక్ చేసుకొని వుంటారు. పత్రికలలో ఈ కంపెనీల ప్రకటనలు విస్తారంగా కన్పిస్తుంటాయి. అంతా వ్యాపార దృక్పథం; వాణిజ్య మనస్తత్వం.

నీగ్రోలు ఇప్పటికి అంటరానివారే!

జాతి, వర్ణ వివక్షతలు అమెరికన్ జీన జీవన స్రవంతిలోనూ అంతర్లీనంగా వున్నాయి. నీగ్రోల విషయంలో ఇది మరీ కొట్టొచ్చినట్లు కన్పిస్తుంది. చట్ట పరంగా సమానత్వం వుంది కాని, సామాజిక వైఖరులలో ఇప్పటికీ నీగ్రోలు అంట రాని వారుగానే బ్రతుకు తున్నారు. మనకు హరిజన, గిరిజన వాడలున్నట్లు వారికి నీగ్రోల పేటలున్నాయి. ఆ ప్రాంతాలలో నివసించ డానికి ఏ తెల్లవాడూ ఇష్టపడడు. మురికి, అవిద్య, అజ్ఞానం, దారిద్ర్యం, నేర మనస్తత్వం, దైన్యం ఆ పేటలలోని ప్రత్యణువులోనూ ప్రతిఫలిస్తుంటాయి. తమ పిల్లల విషయంలో ఎంతో స్వేచ్ఛ ఇచ్చినట్లు కన్పించే అమెరికన్‌తల్లిదండ్రులు, నీగ్రోలను పెళ్లాడబోతే అర్థం పండుకుంటారు. తెల్లవారు, నల్లవారు పరస్పరం ప్రేమించుకోవడం, పెళ్లాడడం చాలా అరుదు. నల్లవారిని ఏ కంపెనీ కూడా బాధ్యతాయుతమైన ఉద్యోగంలో నియమించదు. డ్రైవర్లు, గుమాస్తాలు, వాచ్‌మెన్‌లు, సేల్స్‌గరల్స్‌గా తప్ప ఉన్నత స్థానంలో నీగ్రోలు కన్పించరు.

డ్రగ్స్‌బానిసలకు ఉచిత ఇంజక్షన్లు

వారిలో చదువు తక్కువ. ప్రభుత్వమూ దానిపట్ల పెద్ద శ్రద్ధ చూపదు. ఆకలి, దారిద్ర్యంవల్ల తల్లిదండ్రులకు పిల్లలను పట్టించుకునే తీరిక, సావకాశం వుండవు. పొట్టనింపుకునే పనివెతుక్కోవడానికే సరిపోతుంది. అందువల్ల వారిలో విచ్చలవిడి తనం, ఆకతాయితత్వం జాస్తవుతాయి. డ్రగ్స్‌కు బానిసలయ్యేది ఎక్కువగా నీగ్రోలే. ఆ వ్యాపారం చేసేది వారే. తెల్లవారున్న ప్రదేశాలలో డ్రగ్స్ కన్పిస్తే కఠినంగా అణచివేసే ప్రభుత్వం- నల్లవారి పేటలలో - ఎయిడ్స్ వ్యాధి నివారణ సాకుతో - ఇంజక్షన్ సిరంజిలు ఉచితంగా సరఫరా చేస్తున్నది. వారికి ఉపాధి చూపించే ప్రయత్నం బదులు, నిరుద్యోగభృతి ఇచ్చి సోమరులుగా తయారుచేస్తున్నది. దీనివల్ల నీగ్రోలలో నేర ప్రవృత్తి అధికమౌతున్నది. దొంగతనాలు, హత్యలు, దోపిడీలు, మానభంగాల నేరస్థులు అధిక భాగం వారే. చికాగో, న్యూయార్క్ నగరాలలో నీగ్రోలున్న పేటలు కొన్నింటికి పగటిపూట వెళ్ళాల్సి వచ్చినా పోలీసులే భయపడ్తారట. తుపాకి కాల్పుల మోత, హత్యలు ఆ ప్రాంతాలలో సర్వ సాధారణం. కారు రోడ్డు పెడితే, తిరిగి చూసేటప్పటికి కన్పించదు.

దేశంలోని ఏ మారుమూల ప్రాంతంలోనైనా దొంగతనం, ప్రమాదం వంటివి జరిగితే పది నిముషాలలోపల పోలీసులు, ఫైరింజన్లు, అంబులెన్స్‌లు చేరుకొనే విస్తృత యంత్రాంగం వుంది వారికి. అయినా నీగ్రోల పేటలలో నేరాలు, డ్రగ్స్ నివారించలేక, నిస్సహాయులైనట్లు చెప్తారు అధికారులు. ఇది నిజమో, లేక నీగ్రోలు అటువంటి దురలవాట్లకు లోనై పేదరికంలో మ్రగ్గిపోవడమే వారి అంతరార్థమో తెలియదు.

అడుక్కునేవారు అధికం నీగ్రోలే!

అమెరికా వీధుల్లో కన్పించే బెగ్గర్స్‌లో అత్యధిక శాతం నీగ్రోలే! దారినపోయే వారిని తమ దైన్యం ప్రతిఫలింజేసే ముఖాలు చూపించి అడుక్కుతినే వారు కొందరైతే; వీధి కూడలిలో చేరి పాటలు పాడుతూ, చిన్న చిన్న గారడీవిద్యలు ప్రదర్శిస్తూ పొట్టనింపుకునేవారు ఇంకొందరు. ప్రపంచానికంతటికీ నీతులు చెప్పే అమెరికా ఈ కొద్దిశాతం మంది ఆకలిని, దరిద్రాన్ని తీర్చలేని స్థితిలో వుందంటే నమ్మలేం. వారట్లా వుండడమే ఆ ప్రభుత్వాలకు ఇష్టమన్నట్లు కన్పిస్తుంది వాతావరణం.

పేదరికపు శాపం

పేదరికపు శాపం సోకిన వారికి, అమెరికాలో వున్నా జీవితం నరకమే. పలు అంతస్తుల అపార్ట్‌మెంట్‌లలో చిన్నచిన్న గదులు, ఫ్లాట్‌లలో పేదవారు నివసిస్తుంటారు. వీరు తమ తమ పిల్లల చదువులకు, తమ జబ్బులకు ప్రభుత్వంపైనే ఆధారపడాలి. ప్రభుత్వ స్కూళ్లు మనవలెనే అస్తుబిస్తు సౌకర్యాలతో వుంటాయి. టీచర్లుంటారు గాని, ఆటస్థలాలు వంటి వసతులుండవు. ప్రైవేటు బదులకు, ప్రభుత్వ స్కూళ్లకు చదువుల్లో ఇక్కడి వలెనే అంతరం వుంది. స్తోమత వున్న వారెవ్వరూ తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకు పంపరు.

ప్రభుత్వాస్పత్రులు అక్కడా అధ్వాన్నమే!

ధర్మాస్పత్రులు మన మద్రాసు జనరలాస్పత్రిని తలపిస్తున్నాయి. వాటిలో సౌకర్యాలు తక్కువ. నిపుణులైన డాక్టర్లు వుండరు. గదులు, వార్డులు క్రిక్కిరిసి వుంటాయి. చికిత్సకోసం వచ్చినవారు గంటల పర్యంతం పొడవాటి క్యూలలో నిలబడి వెయిట్ చేయాలి. ప్రభుత్వాస్పత్రులకు వచ్చేది ఎక్కువగా నీగ్రోలే. ప్రైవేటు వైద్యం చాలా ఖరీదైనది. ఒక మోస్తరు కుటుంబాలు భరించలేవు. చిన్న జ్వరం వచ్చినా ఐదారు వందల డాలర్లు వదుల్తుంది. స్కానింగ్ వంటి పరీక్షలు చేయించాల్సిన అవసరం పడితే రెండు నుంచి ఐదువేల డాలర్లు (60వేల నుంచి లక్షా50వేల రూపాయలు) ముట్ట జెప్పాలి. మధ్యతరగతి కుటుంబాలు దీన్ని భరించలేవు. అందువల్ల అందరూ ముందు జాగ్రత్తపడి ఇన్సూరెన్స్ చేయించుకుంటారు. వారి జీతాలనుంచి ఇన్సూరెన్స్ హోంలోన్, క్రెడిట్‌కార్డ్ ఛార్జీల వంటివి ఆటోమాటిక్‌గా కట్ అయిపోతాయి.

రాజకీయ అవినీతి చట్టబద్ధం

మందుల ఖరీదు, డాక్టర్ల ఫీజులు అపరిమితం. మెడికల్, ఫార్మాస్యూటికల్ అసోసియేషన్లు తమ సభ్యుల నుంచి చందాలు దండి, రాజకీయ పార్టీలకు, సెనెటర్లకు ప్రచారధనం పెద్ద ఎత్తున సమర్పిస్తుంటారు. ఇదొక చట్టపరమైన అవినీతి కార్యక్రమం. ఆ నిధులు తీసుకున్న రాజకీయ నాయకులు, పార్టీలు పార్లమెంట్‌లో వారికి సంబంధించిన బిల్లులు వచ్చినప్పుడు వారిని సమర్థిస్తూ మాట్లాడుతారు. అమెరికా అధ్యక్షుడు ప్రజలందరికీ వర్తించే మెడికల్ బిల్లు ప్రవేశపెడితే; ఆస్పత్రులు, డాక్టర్ల దోపిడీని నివారించడానికి ప్రయత్నిస్తే- ఈ సంఘాలు దాన్ని ప్రతిఘటించి, నివారించాయి. అవినీతి, అక్రమార్జన, అధిక ధరల దోపిడీ వంటి అవలక్షణాలలో అమెరికా ప్రపంచంలోని మరే దేశానికీ తీసిపోదు. కానీ అవి మనవలె విచ్చలవిడిగా గాక, వ్యవస్థీకృతమైన గౌరవ రూపంలో వుంటాయి. (కొరవ పైవారం)

-డోలేంద్ర-

NCS

☎ : 23538

కోచింగ్ ఇన్స్టిట్యూట్

రోహిణి నగర్, (ముత్తుకూరు రోడ్) నెల్లూరు. 4

మొదటి రెండు బ్యాచ్‌లలోనే
142 ఇంజనీరింగ్ సీట్లను
23 మెడికల్ సీట్లను సాధించిన సంస్థ

EAMCET లో మా సంస్థ సాధించిన అత్యుత్తమ ర్యాంకులు

29	52	68	80	93

EAMCET - 95
LONGTERM COACHING

- 10.9.94 నుండి క్లాసులు ప్రారంభం
- మీడియం: తెలుగు / ఇంగ్లీషు
- విద్యార్థినీ, విద్యార్థులకు ప్రత్యేక హాస్టలు వసతి కలదు.
- సీటు కావలసిన వారు రూ. 500/- M.O. / D.D. పంపి సీటు రిజర్వు చేసుకొనవచ్చును.

SEAT GUARANTEE
INTE SIVE PROGRAMME

- EAMCET - 95 లో సీటు రానిచో కోచింగ్ ఫీజు తిరిగి ఇవ్వబడును.
- సీటు కావలసిన వారు స్వయముగా సంప్రదించండి.

డే స్కాలర్స్‌కు ప్రవేశం కలదు

K.S. Rao, Director

Edited Printed and Published by N. Dolendra Prasad at Zamin[illegible] Press OFFSET Printing at Navagara Paper Products (India) Ltd.,